ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -136 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం 29 ఆగస్టు 2025

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

## అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు



- కుటుంబ వివరాలు..పథకాల నమోదు
- అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీ డిజైన్
- ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు
- రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ
- అధికారులను ఆదేశించిన సిఎం

**అమరావతి,ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారుమిగతాది 2లో...





# దుష్ప్రచారం కట్టడికి చట్టం అవసరం

- రాష్ట్రం నిలకడగా అభివృద్ధి చెందాలంటే సుస్థిర ప్రభుత్వం కావాలి
- మూడు పార్టీలూ కలిసే ఉంటాయి: పవన్ కల్యాణ్
- అనుమానమేమీ పెట్టుకోవద్దని జనసేన నేతలకు స్పష్టీకరణ
- విశాఖలో 'సేనతో సేనాని' సమావేశాలకు హాజరు
- సోషల్ మీడియాలో మహిళలపై జుగుప్సాకర వ్యాఖ్యలు,
- నేడు ప్రత్యేక ఆహ్వానితులతో భేటీ.. రేపు విస్తృత సమావేశం
- 3 పార్టీలూ కలిసే ఉంటాయి: పవన్
- విశాఖలో 'సేనతో సేనాని' సమావేశాలు



**విశాఖపట్నం,ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో మరో పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వమే ఉంటుందని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి తేల్చిచెప్పారు. మూడు పార్టీలూ కలిసే ఉంటాయని, అందులో అనుమానమేమీ పెట్టుకోవద్దని స్పష్టంచేశారు.మిగతాది 2లో...

# 75 ఏళ్లకు పదవీ విరమణ లేనే లేదు



## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

### జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**న్యూఢిల్లీ,,ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** ప్రతి భారతీయ జంటకు ముగ్గురు పిల్లలు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ప్రతి మహిళకు 2.1 మంది పిల్లలు అనే ప్రత్యామ్నాయ జనన రేటును ఆయన వెల్లడించారు. గురువారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో జనాభా అంశంపై మాట్లాడారు. మూడు కంటే తక్కువ జనన రేటు ఉన్న సమాజాలు నెమ్మదిగా అంతరించిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారని భగవత్ అన్నారు. కావున, మూడు కంటే ఎక్కువ జనన రేటును కొనసాగించాలని, మిగతాది 2లో...

# ఉత్తర తెలంగాణ అతలాకుతలం

## కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం



- చెరువుల్ని తలపించిన కాలనీలు
- స్తంభించిన జనజీవనం
- పదిమంది మరణించినట్లు డీజీపీ ప్రకటన
- మరో మూడ్రోజులు అతిభారీ వర్షాలే
- శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిలు
- సహాయక చర్యలు ముమ్మరం చేయండి..
- మెదక్ జిల్లా వరద ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే



2లో.

అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి.

# విదేశీ విద్యార్థులకు ట్రంప్ మరో షాక్

- అమెరికాలో 'డ్యురేషన్ ఆఫ్ స్టే' కుదించే ప్రతిపాదన
- నాలుగేళ్లకు మించి ఉండకుండా కట్టడి చేయనున్న ట్రంప్
- విద్యార్థుల వీసాల్లో కీలక మార్పులకు ప్రయత్నాలు



2లో.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

## అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

## వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలన్న గొట్టిపాటి

**అమరావతి,ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు- లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. మిగతాది 2లో...



# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... ఒకరికి ఊరట... ఇద్దరికి నిరాశ

## ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్లు వేసిన దిలీప్, కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్

### పైలా దిలాప్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు

### కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ కు నిరాశ

**అమరావతి,ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టు ఈరోజు మిశ్రమ తీర్పు వెలువరించింది. ఒక నిందితుడికి ఊరట కల్పిస్తూ బెయిల్ మంజూరు చేయగా, మరో ఇద్దరి అభ్యర్థనలను తోసిపుచ్చింది.మిగతాది 2లో...



# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

## కుటుంబ వివరాలు..పథకాల నమోదు -అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీ డిజైన్

### అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు

**(మొదటి పేజీ తరువాయి)**

. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమం÷-తరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ- హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

# ఉత్తర తెలంగాణ అతలాకుతలం

హైదరాబాద్:-

భారీ వర్షాలు, వరదలతో ఉత్తర తెలంగాణ వణికిపోయింది. రోడ్లు, కాలనీలు, ఇండ్లు, చెరువులు, కుంటలు, కాల్వలు అనే తేడా లేకుండా అన్నీ జలమయం అయ్యాయి. గతంలో ఎన్నడూ ఈ తరహా జలవిపత్తును చూడలేదని స్థానికులు ఆందోళనలు వ్యక్తం చేశారు. గతంలో లోతట్టు ప్రాంతాలే ముంపునకు గురయ్యేవి. ఇప్పుడు లోతట్టు, మెరక ప్రాంతాలనే తేడా లేకుండా అన్నీ నీటమునిగాయి. వరద భీభత్సానికి స్థానిక అధికార యంత్రాంగం చేష్టలుడిగిపోయింది. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి. ప్రాణనష్టాన్ని నివారించాలనే ఏకైక లక్ష్యంతో అధికారులు పనిచేశారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది సహాయ చర్యలకు ఆటంకాలు ఏర్పడటంతో, ప్రభుత్వం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అధికారుల్ని సంప్రదించింది. దీనితో ఎయిర్‌ఫోర్స్ అధికారులు ఏరియల్ సర్వే చేసి, ప్రమాదంలో ఉన్న అనేకమందిని హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలో అధికారులతో సమీక్ష నిర్వహించాలని సీఎం భావించారు. కానీ ఆయన హెలికాప్టర్ దిగేందుకు అనువైన ఖాళీస్థలం లేకపోవడంతో, తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. ఆ స్థాయిలో వర్షాలు, వరదలు ఉత్తర తెలంగాణను ముంచెత్తాయి. పంటలు నీట మునిగాయి. వందలాది మూగజీవాలు వరదల్లో కొట్టుకుపోయాయి. వరద ప్రాంతాలన్నీ హృదయవిదారక దృశ్యాలతో చలింపచేస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో పదిమంది మరణించారని డీజీపీ జితేందర్ ప్రకటించారు. వచ్చే మూడ్రోజులు కూడా ఇదే తరహా భారీ వర్షాలు ఉంటాయని




హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలోని హవేలీఘన్‌పూర్ మండలంలో జరిగిన వరద నష్టాన్ని గురువారం సాయంత్రం ఆయన ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ల్యాండ్ అయిన తర్వాత కలెక్టరేట్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు, ఎమ్మెల్యేలతో వరదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాల అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో వర్షాలు, వరదల వల్ల వాటిల్లిన నష్టానికి సంబంధించిన ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఏరియల్ వ్యూ ద్వారా వరదల్ని పరిశీలించిన సీఎం.. ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా నష్టాన్ని స్వయంగా చూశారు. జిల్లాల్లో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తున్నామని రైతులకు రాబోయే పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని, నానో యూరియాపై రైతులకు అవగహన కల్పించాలని అన్నారు. సీఎం పర్యటనలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు, కలెక్టర రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.

# దుష్ప్రచారం కట్టడికి చట్టం అవసరం

**(మొదటి పేజీ తరువాయి)**

'సేనతో..సేనాని' పేరిట జనసేన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. బీచ్‌రోడ్డులోని బే వ్యూ హోటల్‌లో ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పవన్ లెజిస్లేచర్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం మిగిలిన నాయకులతోనూ భేటీ అయ్యారు. ఆయా సందర్భాల్లో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నిలకడగా అభివృద్ధి సాధించాలంటే స్థిరమైన ప్రభుత్వం అవసరమని, ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల రీత్యా టీడీపీ, బీజేపీతో కలిసే జనసేన ముందుకు నడుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని నడిపించే కూటమి విషయంలో ఎవరు, ఎక్కడ, ఏమి మాట్లాడినా జాగ్రత్తగా వ్యవహరించాలని.. అంతా ఏకాభిప్రాయంతో ఉండాలని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై, మహిళలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అసెంబ్లీలో ఎండగట్టాలని, దానిపై చట్టం తీసుకొచ్చేలా యత్నించాలని సూచించారు. 'దీనిపై నిపుణులతో ప్రత్యేక రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి, సూచనలు తీసుకుందాం. జనసేన సిద్ధాంతాల ఆధారంగా నిర్మితమైంది. ఆ భావజాలానికి ప్రజలు కనెక్ట్ అయ్యారు. పార్టీని ముందుకు నడిపించడంతో యువతదే కీలక పాత్ర. ఆ యువశక్తికి నాయకులు అండగా నిలవాలి' అని సూచించారు. నియోజకవర్గాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

త్వరలో కార్యకర్తల ఇంట్లో జనసేనాని బస: సుందరపు

పవన్ నిర్వహించిన లెజిస్లేచర్ సమావేశంలో చర్చించిన విషయాలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ వివరించారు. సోషల్ మీడియాలో మహిళలపై పెడుతున్న పోస్టుల వల్ల ఎదురవుతున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రతపై మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు తీర్మానాలు ప్రతిపాదించగా.. ఆమోదించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోతమ అధినేత జిల్లాల పర్యటనలు చేసినప్పుడు కార్యకర్తల ఇంట్లో బస చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానికి ఆయన అంగీకరించారని వెల్లడించారు. శనివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే సభకు 14,500 మంది ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించాం. మరో పది వేల మంది కూడా హాజరవుతారు. వారినుద్దేశించి పవన్ మాట్లాడతారు' అని చెప్పారు. 30న నిర్వహించే సమావేశ ప్రాంగణానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినట్టు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ప్రీతి అనుమానాస్పద మృతిపై మొదట స్పందించి, అక్కడకు వెళ్లి 2లక్షల మందితో సమావేశం నిర్వహించింది తమ అధినేతేనని విజయకుమార్ చెప్పారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

**విశాఖపై ప్రత్యేక అభిమానం**

విశాఖపట్నం అంటే తనకు ప్రత్యేక అభిమానమని, గతంలో ఇక్కడ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని వస్తే నోవాటెల్ హోటల్ నుంచి బయటకు రాకుండా కట్టడి చేశారని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత తొలుత విశాఖే వచ్చానని, అప్పుడు కూడా ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, అందుకే పార్టీ సమావేశాలు ఇక్కడ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక్కడి నుంచి ఏమి చేసినా పార్టీకి, రాష్ట్రానికి మేలు జరుగుతుందనే విశ్వాసం ఉందన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... ఒకరికి ఊరట... ఇద్దరికి నిరాశ

**(మొదటి పేజీ తరువాయి)**

వివరాల్లోకి వెళితే, గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంలో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పైలా దిలీప్, రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, రాజ్ కేసిరెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా (పీఏ) పనిచేసిన పైలా దిలీప్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఇదే కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను మాత్రం న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో వారు మరికొంత కాలం జైలులోనే ఉండాల్సి ఉంటుంది. ఈ తీర్పుతో ఒకరికి ఉపశమనం లభించగా, మిగిలిన ఇద్దరికీ నిరాశే ఎదురైంది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుండగా, కోర్టు తాజా ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (ఏ÷ఎషఘాశష శు ఔషపశస) -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒక-టె-ండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటు-న్నట్లు-వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్.

# 75 ఏళ్లకు పదవీ విరమణ లేనే లేదు

**(మొదటి పేజీ తరువాయి)**ఇది అన్ని దేశాలలో జరుగుతోందని మోహన్ భగవత్ అన్నారు. సరైన వయస్సులో వివాహం చేసుకుని, ముగ్గురు పిల్లలను కనడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇళ్లలోని పిల్లలు చక్కని నడవడిక నేర్చుకుంటారు. భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎటువంటి ఆటంకాలు ఉండవు. వైద్యులు చెప్పింది ఇదే... మన దేశ జనాభా 2.1 జనన రేటును సిఫార్సు చేస్తోంది. ప్రతి భారతీయ జంట, దేశ ప్రయోజనాల దృష్ట్యా ముగ్గురు పిల్లలను కనడానికి ప్రయత్నించాలని అయితే, దీనిలో ఒక ఆందోళనకరమైన అంశం ఉంది. జనాభా ఒక వరం కావచ్చు లేదా భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం పెట్టాలి. అందుకే జనాభా విధానం ఉంది. కావున, జనాభా నియంత్రణలో ఉండేలా చూసుకోవడానికి అదే సమయంలో తగినంతగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువ మంది ఉండకూడదు. వారి పెంపకం సరిగ్గా ఉండేలా చూసుకోవడానికి ఇది అందరూ అంగీకరించాల్సిన విషయం అని అన్నారు.

# విదేశీ విద్యార్థులకు ట్రంప్ మరో షాక్

- **అమెరికాలో 'డ్యురేషన్ ఆఫ్ స్టే' కుదించే ప్రతిపాదన**
- **నాలుగేళ్లకు మించి ఉండకుండా కట్టడి చేయనున్న ట్రంప్**
- **విద్యార్థుల వీసాల్లో కీలక మార్పులకు ప్రయత్నాలు**

అమెరికాలో చదువుకుంటున్న, ఉన్నత చదువుల కోసం ఆ దేశానికి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా.. తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్-1, జే%-%1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ వెసులుబాటు ప్రకారం.. విద్యార్థులు ఎంతకాలం చదవాలనుకుంటే అంతకాలం అమెరికాలో ఉండొచ్చు. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

అందుకే కొన్ని రకాల వీసాదారుల నివాస అనుమతులపై పరిమితి తీసుకొస్తున్నామని తమ నోటీసుల్లో పేర్కొంది. ఈ ప్రతిపాదనలను ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేయనున్నారు. ఆ తర్వాత ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజాభిప్రాయ సేకరణను తప్పించి తక్షణమే అమలు చేసేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే అవకాశమూ లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పులు అమలులోకి వస్తే ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్న 3.3 లక్షల మంది భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది.

# విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్

విశాఖపట్నంలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ త్వరలో ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఈ సెంటర్ సాగర నగరం వైజాగ్‌లో నిర్మాణం కానుంది.%అమరావతి, ఆగస్టు 28: విశాఖపట్నంలో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ త్వరలో ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఈ సెంటర్ సాగర నగరం వైజాగ్‌లో నిర్మాణం కానుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో ఈ సెంటర్ రూపుదిద్దుకోనుంది.విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఇది గ్రీన్ ఎనర్జీ వినియోగంతో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది.హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖపట్నం మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో ఈ డేటా సిటీని అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న కూటమి ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది.

ప్రజా రిపబ్లిక్


# నడిరోడ్డుపై వర్షపు నీరు నిల్వ

## - రోగాల పడుతున్న గ్రామస్తులు



**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 28, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కనబడకల గ్రామంలో నడిరోడ్డుపై వర్షపు నీరు బాత్రూంలో నీళ్ల నిలువచేరి ప్రజల రాకపోకలకు త్రివ అంతరాయం కలగుడంతో పాటు అనేకమంది కింద పడి దెబ్బలు తాకుతున్నాయి వృద్దులు, పిల్లలు తిరగడానికి సాధ్యం కావడం లేదు ప్రజాప్రతినిధులు ఓట్లే వేయించుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎమ్మెల్యేకు ఈ రోడ్లు కనబడటం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నాగేశ్వరావు ఆరోపించారు, గురువారం గ్రామస్తులతో కలిసి పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కనమడకల గ్రామస్తులు మక్కలి స్వాములు, ఉయ్యాలవాడ మద్దమ్మ గుడ్లు, ఎల్లమ్మ ,చిన్న ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు ఎండాకాలంలో వాన కాలంలో నిరంతరం వర్షపు నీరు నిల్వ ఉండడం వలన చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వారికి అంటురోగాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని కావున ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని డ్రైనేజ్ కాలువ ఏర్పాటు చేయాలని లేదా గ్రామ పంచాయతీ ముందు ఆందోళన చేయబడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు మక్కువతో నగరపాలక మేనేజర్



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్న రాముడుకి తెలుగు భాషపై ప్రత్యేకమైన అభిమానం ఉంది. ఆయన సంతకాలు, తపాలా, మార్గదర్శకాలు, అన్నింటినీ తెలుగులోనే రాస్తారు. నేటి కాలంలో అధికార భాషగా ఆంగ్లం ఎక్కువగా వాడుతున్నా, చిన్నరాముడు మాత్రం తన మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేకత సాధించారు.ఆయన ఈ అలవాటు సహచర ఉద్యోగుల్లోనూ ఒక మార్పు తీసుకొచ్చింది. కార్యాలయంలో పత్రాలు, నోటీసులు తెలుగులో రావడానికి ప్రోత్సాహం లభిస్తోంది. ప్రజలు సులభంగా అర్థం చేసుకునేలా అధికారిక సమాచారాన్ని తెలుగులో అందించడం ఆయన ముఖ్యలక్ష్యం.శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని చిన్న రాముడు చెప్పిన మాటలు ఇవి “మన మాతృభాషను వాడటం కేవలం భాషాభిమానం మాత్రమే కాదు, అది మన సంస్కృతికి గౌరవం. అధికారికంగానూ, వ్యక్తిగతంగానూ తెలుగు వినియోగం పెరిగితే, భవిష్యత్ తరాలకు మంచి మార్గం చూపినట్లవుతుంది.”తెలుగు భాషపై చూపుతున్న ఈ మక్కువతో చిన్న రాముడు, ఒక అధికారి కృషి ఎంతటి మార్పు తీసుకురాగలదో నిరూపిస్తున్నారు. ఆయన ఆచరణ సహచరులకు ప్రేరణగా, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# నేడు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ - పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం “ఓపెన్ ఫోరం” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్‌ఆర్‌ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవల్లో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు.పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడంతో పాటు వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# సాగు నీటి కోసం రాజు యాదవ్ పోరాటం



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా గూడూరు మండలంలోని బూడిదపాడు, కె.నాగలాపురం, పెంచికలపాడు గ్రామాల రైతుల కోసం బీజేపీ యువ మోర్చా కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ వంగూరు రాజు యాదవ్ పోరాటం కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం తుంగభద్ర డ్యామ్ ఎల్ ఎల్ సి కాలువ అసిస్టెంట్ ఇంజనీర్ నాగలాపురం సెక్షన్ ఆఫీసర్ బూడిదపాడు గ్రామానికి చేరుకున్నారు. ఆయనతో కలిసి రాజు యాదవ్ కాలువలను పరిశీలించారు.ఏ ఈ మాట్లాడుతూ " ఎల్.ఎల్.సి కాలువకు 250 క్యూసెక్కుల నీరు రావాలి. కానీ ప్రస్తుతం 60 క్యూసెక్కులు కూడా రావడం లేదు. దీంతో రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి. వచ్చే ఏడాదిలోపు ఈ మూడు గ్రామాలకు సాగునీరు అందేలా చూస్తాం" అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ "రైతుల కోసం నేను నెలలుగా చేస్తున్న పోరాటానికి అధికారులు దిగి రావడం ఆనందంగా ఉంది. నీటి కొరతతో ఈ ప్రాంత రైతులు ఉపాధి కోసం వలసలు వెళ్తుండటం బాధాకరం. అప్పుల బాధతో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కొత్తగా రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. “ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైతే గూడూరు, కోడుమూరు, కల్లూరు మండలాల్లోని పలు గ్రామాల రైతులకు లాభం చేకూరుతుంది. దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది” అని రాజు యాదవ్ స్పష్టం చేశారు.

# బషీర్ బాగ్ విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

## :- వామపక్ష పార్టీ నేతలు




**నందికొట్కూరు, ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై భారీ భారాలు మోపటానికి నిరసనగా ఆగస్టు 28 ప్రతిజ్ఞ దినంగా పాటించాలని రాష్ట్ర వామపక్ష పార్టీలు పిలుపులో భాగంగా నందికొట్కూరులో స్థానిక పటేల్ సెంటర్ నందు వామ పక్షాలు (సిపిఐ సిపిఎం ,సిపిఐ, ఎంఎల్) ఆధ్వర్యంలో బాషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమ అమరులకు రఘురాం మూర్తి ,నాగేశ్వరరావు నరసింహులు, శ్రీనివాసులు ,పకీరయ్య వామపక్ష నాయకులు నివాళులు అర్పించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా అధికారంలోకి వస్తె విద్యుత్ చార్జీలు పెంచకపోగా తగ్గిస్తామన్న హామీని మరిచి అధికారం చేపట్టిన ఏడాదికాలంలో ట్రూఅప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారం మోపడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన స్మార్ట్మీటర్లను అధికారంలోకి వచ్చిన తర్వాత బలవంతంగా బిగించడం వంటి చంద్రబాబు ప్రభుత్వ చర్యలనునిరసిస్తూ మరలా 25 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో 9 వామపక్ష పార్టీలు ఆగస్టు 28న ‘ప్రతిజ్ఞా దినం’ పాటించాలని పిలుపు ఇచ్చాయి. రాష్ట్రం విడిపోయిన తర్వాత,యాదృచ్ఛికంగా ఇప్పుడు కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. బషీర్ బాగ్ కాల్పులు జరిగి 25 సంవత్సరాలు నిండినా చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలలో ఏమాత్రం మార్పు లేకపోగా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న ధీమాతో కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను చంద్రబాబు ప్రభుత్వం రెట్టించిన ఉత్సాహంతో అమలుచేస్తున్న ఫలితంగా విద్యుత్ రంగంలో సరికొత్త విధానాలను అనుసరిస్తూ ప్రజలపై మరిన్ని భారాలు మోపడానికే పథకాల రూపొందిస్తున్నారు దాని ఫలితంగానే నేడు రాష్ట్రవ్యాప్తంగావివిధ రూపాలలో పెరుగుతున్న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు విద్యుత్ చార్జీలను పెంచేది లేదని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పటికే వినియోగదారులపై రూ. 15,485 కోట్ల సర్దుబాటు చార్జీల భారం మోపింది ఈ భారంకాక నాలుగు రకాల అదనపు సర్దుబాటు చార్జీలు ట్రూ అప్, ఎఫ్పీపీసీఏ ల పేరుతో అదనంగా కోట్ల రూపాయలలోవినియోగదారుల నుంచి పిండుతున్నారు ఈ భారాలు చాలావన్నట్లు బడా కార్పొరేట్‌శక్తి అదానీ ప్రయోజనాలకోసం స్మార్ట్ మీటర్ల నిలువు దోపిడీ పథకానికి తెరలేపింది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును ఆర్డినెన్స్ రూపంలో తెచ్చిన దాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు కోసం చేస్తున్న ప్రయత్నాలపై వామపక్ష శక్తులతో కూడిన విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక అంచలవారి ఉద్యమాన్ని సాగిస్తున్నది. ఇప్పటికే స్మార్ట్ మీటర్లను కేరళ,కర్నాటక, తమిళనాడు లాంటి రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. పశ్చిమబెంగాల్లోమమతా బెనర్జీ ప్రభుత్వం ప్రారంభించిన స్మార్ట్ మీటర్ల ప్రయోగాన్ని వామపక్ష శక్తులుఐక్యంగా తిప్పికొట్టాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో వినియోగదారులపై వేస్తున్న మోయలేని భారాలను తిప్పి కొట్టడానికి బషీర్ బాగ్ లో విద్యుత్ అమరుల ఉద్యమాస్ఫూర్తి తో వామపక్ష పార్టీలు వినియోగదారులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,మజీద్ నియా, అరుణ్ రజితమ్మ ,గోపాలకృష్ణ ,రాజు జయమ్మ ,హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాలు ప్రజా సంఘాలు విద్యుత్ అమరవీరులకు

# సచివాలయం ముందు ప్రతిజ్ఞతో నివాళులు





**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 28, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆగస్టు 28న ఓర్వకల్లు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ముందు 2000సంవత్సరాలలో విద్యుత్ పోరాటంలో చనిపోయిన అమరవీరులకు ప్రతిజ్ఞ చేసి నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న, సిపిఐ పార్టీ మండల నాయకులు పి సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు రామకృష్ణ , మద్దిలేటి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడున్నప్రభుత్వం టిడిపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు నిబంధనల మేరకు కరెంటు చార్జీలను ప్రజలపై విపరీతమైన భారాలను మోపడంతో రాష్ట్రంలోని 9 వామపక్షాలు పార్టీలు కాంగ్రెస్ తో పాటు చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టారు, ఆ సందర్భంగా సామరస్యంగా ప్రదర్శనగా వెళుతున్న ప్రజలపై టిడిపి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ముళ్లకంచెలు రోడ్లపై వేసి వాటర్ గ్యాంగ్ వాటర్ తుపాకులతో విచక్షణ రహితంగా ప్రజలపై దాడి చేయడంతో అక్కడికక్కడే ముగ్గురు చనిపోయారని అనేకమందికి తీవ్ర గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఉద్యమం అనంతరం జరిగిన ఎన్నికల్లో అప్పుడున్న టిడిపి ప్రభుత్వం గోరంగా ఓడిపోయిందని దాంతో కరెంటు చార్జీలు పెంచాలని ఆలోచన ప్రభుత్వాలకు రాలేదని ఆ చనిపోయిన అమరవీరుల త్యాగాలతోనే నేటి వరకు కరెంటు చార్జీలు పెరగలేదని కొనియాడారు అయితే గత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి ఆధాని స్మార్ట్ మీటర్ల ఒప్పందాలు ట్రూ అఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై చేస్తున్న భారాలను తగ్గిస్తామని మాయ మాటలు చెప్పి నేడు గత ప్రభుత్వం విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా గత ప్రభుత్వం విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు, విద్యుత్ ఉద్యమంలో అమరులైన కామ్రేడ్ రామకృష్ణ కామ్రేడ్, విష్ణువర్ధన్ రెడ్డి కామ్రేడ్, బాలస్వామి కి ప్రతిజ్ఞ చదివి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల నాయకులు శ్రీరాములు చిన్న మద్దయ్య అన్నయ్య అనిల్ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):**
బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాల్య వివాహాల నివారణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాథని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే అందరూ షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్డిఏ, మెప్మా , లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిషోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏడు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రెండు వారాలలోపు బాల్యవివాహాల నిషేధంపై వాల్ పెయింటింగ్స్ వేయడం పూర్తి చేసి నివేదిక అందించాలని జడ్పీ సీఈఓని ఆదేశించారు. పోలీస్ శాఖ వారి నుంచి బాల్య వివాహాలకు సంబంధించిన జిల్లాలో ఎన్ని బాల్యవివాహాలు జరిగాయి, ఎన్ని ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి, ఎన్ని బైండోవర్లు జరిగాయి అన్న నివేదిక అందించాలని ఆదేశించారు. డిస్టిక్ రిజిస్టర్ ప్రతి నెల సమావేశానికి హాజరు తప్పనిసరిగా కావాలని, అలాగే వివాహాలు రిజిస్టర్ చేసేటప్పుడు ఆన్లైన్లో నమోదైన వివాహాల రిపోర్ట్ తీసుకొని మీటింగ్ అటెండ్ కావాలని తెలిపారు. రెడ్స్ ఎన్జీవో వారు ఒక వివాహాన్ని రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించాలని, ఒక వివాహాన్ని రిజిస్టర్ చేయించడానికి, అందుకు ఎలాంటి ఆధారాలు అవసరం అవుతున్నాయి అన్నది వచ్చే సమావేశంలో తెలపాలన్నారు. వచ్చే సమావేశంలో డిస్టిక్ ప్రొబేషన్ ఆఫీసర్ జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా ముందుగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లెపోగు నాగమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి సూచికను క్షుణ్ణంగా వివరించారు. ఐసిడిఎస్ శాఖ డిస్టిక్ మిషన్ వాత్సల్య %ఁ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ శ్రీదేవి జిల్లాలో జరుగుతున్న బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల గురించి వివరించారు. జూన్ 26వ తేదీన జరిగిన సమావేశంలో ఏపి డిపార్ట్మెంట్ కు జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూడడానికి ఏమి బాధ్యతలు అప్పగించారు అన్నదానిపై సమీక్షించడం జరిగింది.ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జెడ్పీ సీఈఓ శివశంకర్, డీసీపీఓ మంజునాథ, డివిఈఓ వెంకట రమణ నాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిపిఓ నాగరాజునాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఇన్చార్జి డిఎంహెచ్ఓ, డి.ఎస్.పి మహిళా పోలీస్ స్టేషన్, జిసిడిఓ, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిఆర్డిఏ అసిస్టెంట్ ఎడి, రిజిస్టర్ ఆఫీస్ నుంచి సీనియర్ అసిస్టెంట్, ఆర్డిటి ఎన్జీవో, జన శిక్షణ సంస్థ, కాజీలు, మరియు పాస్టర్లు, పురోహితులు, డిసిపియు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డీఎస్సీ పోస్టుల భర్తీపై మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి యువత ఉపాధ్యాయులుగా విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. అయితే యువత బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్నామన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభాషలో టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా... తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్పుచేసిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

# విద్యుత్ ఉద్యమ అమరులకు ఘన నివాళి

## విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాల్సిందే స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ



**అనంతపురం విద్యుత్తు, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగ%శీ%గా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని సంస్కరణలను రద్దు చేసుకొని తీరాల్సిందేనని డిమాండు చేశారు. 2000 సవంత్సరం ఆగష్టు 28న అప్పటి ప్రభుత్వంలో నున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి వర్ధంతి సభను వామపక్షాల ఆధ్వర్యంలో గురువారంఅనంతపురం జిల్లా కేంద్రంలోనీ క్లాక్ టవర్ వద్ద ఘనంగా నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి వామపక్ష పార్టీల నాయకులు నాగరాజు చంద్రశేఖర్ రఘు మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట నాటి , నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన విద్యుత్ ఉద్యమంలో ముగ్గురు ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని నమ్మబలికిన తండ్రి కొడుకులు చంద్రబాబు లోకేష్ ఇద్దరూ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వెళ్లిన బాటలోనే వీళ్లు కూడా పయనిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై రూ. 15400 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపారని మరో 12 వేల కోట్ల భారం పెట్టబోతున్నారని ప్రజా ఉద్యమం తప్పదని నారాయణస్వామి హెచ్చరించారు. విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతుండడం పై మండిపడ్డారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు విద్యుత్ ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని గుర్తు చేశారు. తిరిగి అదే తప్పు చేస్తున్నాడనీ, ఆ తప్పును గత సీఎం జగన్ పై మోపి ముందుకు సాగుతూ ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యుత్ ఉద్యమం అప్పట్లో దేశంలోనే సంచలనాత్మకంగా చర్చనీయాంశంగా వుండేది. ఉద్యమం సమయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకుండా రాష్ట్ర సిఇఒగా ముద్ర వేసుకొని నియంతలా వ్యవహరించడంతోనే బాబు ఓటమికి గురైనాడని రాజారెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఊపు దింపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలకు విద్యుత్ చార్జీలు తగ్గించడంలో పాటు స్మార్ట్ మీటర్లు అడ్డుకుంటామని చెప్పి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురి చేయడంపై కమ్యూనిస్టులుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున రాజారెడ్డి నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు టి. నారాయణస్వామి పద్మావతి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్ర కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య రమణ రాజేష్ కుళ్లాయిస్వామి రమేష్ సిపిఐ నాయకులు కృష్ణుడు రామకృష్ణ నరేష్ ఆనంద్ అల్లిపీరా జయలక్ష్మి ఎల్లుట్ల నారాయణస్వామి ధనుంజయ జానకి మున్నా సుందరరాజు మంజునాథ్ సమీర్ నాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**పెన్షన్లపై వైసీపీది అనవసర రాద్ధాంతం**

**రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణం**

**భూమి పూజ చేసిన మంత్రి**

**ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కూడా భూమి పూజ**





**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఆగస్టు 28, (రిపబ్లిక్ న్యూస్)** అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మంటపాలకు ఉచిత విద్యుత్ కూడా అందజేస్తున్నామన్నారు. ప్రజాభీష్టం మేరకు సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

**అర్హుల పెన్షన్లు తొలగించడం లేదు**

అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలేదని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, పార్టీని బతికించుకోడానికి ఆ పార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నామని, ఇప్పటికే రేషన్ కార్డులు అందజేశామని మంత్రి సవిత తెలిపారు.

**ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహం**

నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో ప్రస్తుతం తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తున్నానని, త్వరలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నియోజక వర్గ కేంద్రం పెనుకొండలో టీడీపీ కార్యాలయం నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో కందుకూర్లపల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారికి భూమి పూజ**

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజక వర్గంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రూ.2 కోట్లతో పీహెచ్సీ భవనాన్ని నిర్మించబోతున్నామన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నామని, రెండు తాగునీటి బోర్లు కూడా మంజూరు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్, అదనంగా మరో బీసీ హాస్టల్ ను కూడా నిర్మించచోతున్నట్లు తెలిపారు. త్వరలో కందుకూరు పల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారి నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కూడా త్వరలో చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మంత్రి సవితకు పి.రొప్పాల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీ ముఠా సభ్యులు అరెస్టు

## రూ. 23 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం







**అనంతపురం క్రైమ్, ఆగస్టు 28,( రిపబ్లిక్ న్యూస్):** ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను ఎత్తుకెళ్తూ దొంగతనాలకు పాల్పడటం ఎంచుకున్నారు. బస్సుల్లోని ప్రయాణీకులను టార్గెట్ చేసుకుని దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను కింద ఎస్పీ జగదీష్ ఐపిఎస్ వివరించారు. ఆర్. సుమతి( 46)కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా.ఎస్. గీత( 37)కుప్పం పాత పేట, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా.ఎస్. రంజిత( 33)కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా.ఎస్. బృంద (27) కుప్పం టౌన్, చిత్తూర్ జిల్లా ప్రస్తుతం అరెస్టయిన నలుగురు అత్యంత సమీప బంధువులు... రక్త సంబంధీకులు. వీరిలో సుమతి ముఖ్యమై నిందితురాలు. వీరి ప్రధాన వృత్తి పూసలు, రోడ్ గోల్డ్ నగలు అమ్ముకోవడం. అయితే... ఈ వృత్తి వల్ల వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోయేది కాదు. ఈనేపథ్యంలో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను లిఫ్టింగులకు పాల్పడటం ఎంచుకున్నారు. ఏడాది కిందట ఈ నలుగురు కనేకల్లుకు వచ్చారు. కనేకల్ బస్టాండ్‌లో ఓ మహిళను గమనించారు. ఆమె తన లగేజ్ బ్యాగ్‌లో బంగారు నగల పెట్టెను జాగ్రత్తగా దాచడాన్ని చూసి, అదే బస్సులో ప్రయాణించారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో వారు చాకచక్యంగా ఆమె బ్యాగ్ జిప్ తెరిచి అందులోని 70 గ్రాముల బంగారు లాంగ్ చైన్, 50 గ్రాముల బంగారు నెక్లెస్‌ను దొంగలించారు. ఈనెల 23 న ఈ ముఠా కళ్యాణదుర్గం బస్టాండ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించి, ఆమెతో పాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్‌కు చేరుకున్నప్పుడు, ఆమె దిగేందుకు ప్రయత్నించగా, వారు ఆమెను అడ్డుకుని బస్సు ముందుకు వెళ్లిన తర్వాత నిర్మానుష్యమైన ప్రదేశంలో బృంద అనే మహిళ కత్తి చూపించి బెదిరించింది. భయాందోళన చెందిన బాధితురాలు తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాల పెట్టెను వారికి ఇచ్చింది. 107.5 గ్రాముల బంగారు ఆభరణాలను (లాంగ్ చైన్, గాజులు, డాలర్ చైన్, ఉంగరం, కమ్మలు) దోచుకున్నారు. బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లను ఎత్తుకెళ్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. రాయదుర్గం రూరల్ సి.ఐ కు రాబడిన పక్కా సమాచారంతో కనేకల్లు మండలం యర్రగుంట క్రాస్ వద్ద ఈ ముఠాను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసింది.

**జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ప్రశంస**

బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగ్ , దోపిడీలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ , పిఎస్ఐ నారాయణరెడ్డి లను , పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ప్రశంసించారు.

**బస్సుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండండి**

బస్సుల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. సాటి ప్రయాణికుల్లా నమ్మిస్తూ ఏమరుపాటుగా ఉన్నప్పుడు విలువైన ఆభరణాలు, నగదు దోచుకునే ముఠాలు ఉన్నాయి. ప్రయాణంలో విలువైన ఆభరణాలు, నగదు తీసికెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులెవర్నైనా తోడుగా వెంటబెట్టకెళ్లడం బాగుంటుందన్నారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. మాటలు కలుపుతూ బ్యాగుల్లో దాచిన బంగారు, నగదు ఎత్తుకెళ్లే అవకాశముంటుంది. అనుమానితులు ఎవరైనా అగుపిస్తే వెంటనే డయల్ 100-112 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రీసర్వే పనులు వేగవంతంగా చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):** రీసర్వే పనులు వేగవంతంగా, పారదర్శకంగా, నిర్ణీత సమయంలో చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం రీసర్వే కార్యక్రమంలో భాగంగా అనంతపురం మండలం **manniila** గ్రామంలో గ్రామ సరిహద్దు రాయిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులోభాగంగా మన్నీల గ్రామ సరిహద్దు ఏ విధంగా నిర్ణయిస్తున్నారని అక్కడున్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకుని, సర్వే ఏ విధంగా జరుగుతుందో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి గ్రామ సర్వే టీమ్ లు ప్రతిరోజు సర్వే సంబంధిత పనులకు హాజరు కావాలని, లేనిచో సంబంధిత అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ రావు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ద

# గుత్తిలో జంగాల కాలనీలో వినాయక చవితి వేడుకలు



**గుత్తి ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని జంగాల కాలనీలో సుంకులమ్మ దేవాలయం దగ్గర కుల పెద్దల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవమల్లి ఈశ్వరయ్య, అశ్వ మారన్న, అశ్వనాగప్ప ఈబుది పెద్దన్న, పకీరప్ప, ఈ బూడి పుల్లన్న, ఆంజనేయులు, ఈ సుంకన్న, కుళ్లాయప్ప, మోత చిన్న ఈరన్న ,గోపి, రాముడు,భక్తాతలు పాల్గొన్నారు

# హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక వెలుగోడు.

### ఐదు సంవత్సరాలుగా డాక్టర్ జాకీర్ చే అన్నదానం.



**వెలుగోడు ఆగస్టు 28 న్యూస్ రిపబ్లిక్ న్యూస్** హిందూ ముస్లింల ఐక్యతకు వెలుగోడు ప్రతీకగా నిలిచింది. పట్టణంలో వినాయక చవితి సందర్భంగా హిందూ సోదరులతో ముస్లిం యువకులు కలిసి వినాయక మండపాలన ఏర్పాటు తోపాటు ,వినాయక మండపాలలో ముస్లిం యువత చురుకుగా పాల్గొనడం హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఇందులో భాగంగానే సి పి నగర్ వినాయక మండపం వద్ద తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ నాయకుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ గత ఐదు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి హిందూ ముస్లింల ఐక్యత కు మారు పేరుగా నిలిచారు . ముస్లిం సోదరులు కూడా వినాయక మండపాల ఏర్పాటులో ఎంతో కొంత సహాయ సహకారాలు అందించడంతోపాటు ఆయా మండపాల వద్ద జరిగే అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. ఏది ఏమైనప్పటికీ శుక్రవారం జరిగే వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా, శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకొనుటకు అందరూ సిద్ధమయ్యారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడండి : సిపిఎం.



**వెలుగోడు ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్** 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి గార్ల వర్ధంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వారి ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. సిఐటియు మండల కార్యదర్శి నాగమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసు రత్నం సిపిఎం పార్టీ మండల నాయకులు మహమ్మద్ రఫీ లు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు విధానాలకు తలొగ్గి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల పైన విద్యుత్తు భారం మోపడానికి ప్రయత్నం చేస్తే ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమం దేశమంతాఆంధ్ర రాష్ట్రం వైపు చూపే విధంగా జరిగింది. ఆనాటి ప్రభుత్వం బషీరాబాద్ లో లక్షలాదిమంది ప్రజలు విద్యుత్ సంస్కరణ వ్యతిరేకిస్తూ ఉద్యమం చేశారు. అప్పటి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా పోలీసులతో కాల్పులు జరిపించి ముగ్గురిని బలి తీసుకున్నది. ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వేల కోట్ల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని టిడిపి నాయకులు లోకేష్ చెప్పారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మర్చిపోయారు. స్మార్ట్ మీటర్ల వల్ల రాష్ట్ర ప్రజల పైన లక్ష ఇరవై వేల కోట్ల రూపాయల భారం మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇది చాలదన్నట్లు ట్రాన్స్కో జెన్కో డిస్కం సంస్థలు మళ్లీ 1271 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాయి. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలుపుతుంది.కేంద్ర ప్రభుత్వం ఏది చెబితే అది కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని దీనివల్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విద్యుత్ సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీట్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటయ్య సుబ్రహ్మణ్యం కిషోర్ కృష్ణ శేఖర్ మన్సూర్ ఖాదర్ గాడిది మల్ల భాష ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# పట్టించుకునే నాథుడే కరువాయే!!

## పడకేసిన పారిశుద్ధ్యం, -వీధి దీపాలు లేక వెలవెలబోతున్న గ్రామాలు

## ప్రభుత్వ అధికారులపై మండిపడుతున్న గ్రామస్తులు








**యాలాల ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థ ల ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల వికారాబాద్ జిల్లా యాలాల మండలం లోని 39 గ్రామ పంచాయతీలలో పలు సమస్యలతో సతమతమవుతున్న గ్రామస్తులు. పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తం ,వీధి దీపాలు లేక నీటి సమస్యలతో
ఇలా చాలాసమస్యలతో గ్రామాలు ఉన్నాయి. సర్పంచ్ ల పదవీకాలం ముగిసి దాదాపు గా రెండు సంవత్సరాలు కావడంతో సమస్యల వలయంగా గ్రామాలు తయారయ్యాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రం మరియు అన్ని గ్రామ పంచాయతీలు అన్ని రకాల సమస్యలతో అల్లాడుచున్నాయి. ప్రస్తుతం పండగలు వినాయక చవితి, మీలాద్ ఉన్నాబి. పండుగలు ఉన్న ఈ సమయంలో కూడా యాలాల మండల కేంద్రం లో గత రెండు నెలలుగా పలు వీధులు అంధకారంలో మగ్గుతున్నాయి. పారిశుద్ధ్యం ప మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా లేక గత నాలుగు రోజులుగా నీరు అందాక, నీటి సరఫరాకు వేరే సదుపాయం లేక కొన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రం లో అయితే వీధి లైట్లు పెట్టించండి మహాప్రభూ అంటే పంచాయతీ సెక్రటరీ నుండి డబ్బులు లేవనే సమాధానం వస్తుందనీ ఆరోపిస్తున్నారు. మండల కేంద్రానికి ఏరి కోరి తెచ్చుకున్న కొత్త పంచాయతీ సెక్రటరీ వచ్చిన తరువాత మండల కేంద్రం పరిస్థితి ఘోరంగా తయారయ్యిందనీ దీంతో అంధకారంలో నే పలు వీధుల ప్రజలు కాలం వెళ్ళబుచ్చుతున్నారు. మండల కేంద్రం లోనే పరిస్థితి ఇలా ఉందంటే మిగితా గ్రామ పంచాయతీ ల్లో పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు అని పలువురు విమర్శిస్తున్నారు.రాత్రి పూట బయటకు రావాలంటే భయం. పాములు, తేళ్ళు ఎక్కడ కాటేస్తాయోనని భయం. మండల కేంద్రం తో పాటు మిగతా గ్రామ పంచాయతీ ల్లో డ్రైనేజీ లు శుభ్రం చేయలేకపోవడం వల్ల వర్షాకాలం దోమలు ఎక్కువై అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంది కావున గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ సరిగ్గా ఉండేలా చూడాలని ప్రజలు కోరుచున్నారు. నిధులు లేక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

## వేగంగా దూసుకెళ్లిన కారు

# డివైడర్ కు ఢీ కొట్టి ఒకరు మృతి

**(రిపబ్లిక్ న్యూస్) పూతలపట్టు ఆగస్టు : 28**



చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం మెట్టూరు సమీపంలోని తిరుమల డైరీ వద్ద ఈరోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.బెంగళూరు నుండి తిరుపతి వైపు వెళ్తున్న కారు అతివేగంగా దూసుకెళ్లి డివైడర్ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఢీకొట్టిన తీవ్రతకు కారు గ్లాస్ బద్దలైపోగా, ఒకరు కిందపడటంతో, మరొకరు స్టీరింగ్కు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రమాదంలో మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

## కోడి పందెంరాయుళ్ళు అరెస్టు

**పుంగనూరు ప్రతినిధి ఆగస్టు 28 రిపబ్లిక్ న్యూస్ :**



మండలంలోని దుర్గసముద్రం గ్రామ పంచాయతీ, బుటకపల్లి సమీపం లోగల మురుగు కుంట వద్ద కోడిపందాలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరావు తన సిబ్బంది తో కలసి దాడిచేసి కోడిపందాలు ఆడుచున్న స్థావరం పై దాడిచేశారు. అంతలో అక్కడ కోడి పందాలు ఆడుచున్న వారు పరుగులు తీశారు. పరుగులు తీసిన వారిని వెంబడించి పట్టుకోవడానికి ప్రయత్నించగా అందులో రామ్మూర్తి, ఆనంద్ ఇద్దరు దొరికారు. వారి వద్ద నుండి రెండు కత్తులు, పద్దెనిమిది వందల నగదు స్వాధీనం చేసుకొని, కేసునమోదు చేయడమైనదని ఎస్సై నాగేశ్వరావు తెల్పారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి త్వరగా తప్పుడు కేసుల నుండి

# విముక్తి కలగాలి అని ప్రత్యేక అభిషేక పూజలు

**పుంగనూరు ప్రతినిధి 28 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలి అని %హూ=జూ% రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున చౌడేపల్లి శ్రీ అభీష్టద మృత్యుంజేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం ఉదయం 101 టెంకాయలు కొట్టి ,ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు,
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా %హూ=% పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు,చౌడేపల్లిమండల %గ్రాజ% దామోదర్ రాజు,%హూ=% పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ %వీ్రా% అంజిబాబు, మండల ఉపాధ్యక్షులు నరసింహా రెడ్డి యాదవ్, మాజీ %వీ్రా% రెడ్డి ప్రకాష్, %హూ=% పార్టీ జిల్లా కార్యదర్శి ఉదయకుమార్ రెడ్డి,సర్పంచుల సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి గారు ,%హూ=% పార్టీ గ్రీవేన్స్ కార్యదర్శి పవన్ కుమార్ విచ్చేసారుపూజా కార్యక్రమం అనంతరం %హూ=జూ% రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నగారిని సంబంధం లేని తప్పుడు



కేసులో 40 రోజులకు పైగా ఆదారాలులేకుండా నిర్బంధించడం సమంజసం కాదు అని ఇది కేవలం కక్షపూరితంగా ఉంది అని అన్నారు ,రాజకీయాలకు అతీతంగా, కులాలు చూడకుండా,మతాలు చూడకుండా అందరికి సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి మా మిథున్ రెడ్డి అన్నగారు అని మరి అటువంటి వ్యక్తి కి తొందరగా కేసుల నుండి విముక్తి కలగాలి అని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాం అన్నారు



ఈ కార్యక్రమంలో
రాజారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, హరీష్ రాయల్,బాగ్యాలత హరి,రామబాణం శ్రీనివాసులు,చరణ్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి, షేర్ ఖాన్, సనాఉల్లా,చాంద్ బాషా, నాగేంద్ర,మంజు నాథ్,మోహన్, అంజనేయులు,శివ శేఖర్,గోపి, రాంకీ ,హరి గంగాధర్, హరి,ఈశ్వర,వినోద్,మల్లికార్జునా,గోవర్ధన్ , నవీన్ ,గణేష్ , తదితర %హూ=జూ% నాయకులు పాల్గొన్నారు.

## కరణం వారి పల్లి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర స్వామివారి అభిషేకం పూజలు చేయించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పుంగనూరు ప్రతినిధి 28 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిని అక్రమ అరెస్టు చేశారని, ఈ దుర్మార్గ ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేని తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా నిర్బంధించినందుకు మిథున్ రెడ్డికి విముక్తి కలగాలని కాగతి గ్రామపంచాయతీ నాయకులు కర్ణంవారిపల్లి గ్రామం చెందిన బోయకొండ మెయిన్ రోడ్డు నందు గల శ్రీ ఆంజనేయ స్వామికి దగ్గర సోమవారం అభిషేకం పూజలు చేయించామని కాగతి గ్రామపంచాయతీ నాయకులు అన్నారు. కాకతీయ గ్రామపంచాయతీ నాయకుల ఆహ్వానం మేరకు చౌడేపల్లి మండలం అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, రాజు బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, సర్పంచ్ షంషేర్, కృష్ణారెడ్డి, పాల గంగిరెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో దాసుకుప్పం బంగారుపేట పిహెచ్సీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

### -వైద్యాధికారులు డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ శివకృష్ణారెడ్డి





**తిరుపతి ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్)**టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం సత్యవేడు మండలంలోని దాసుకుప్పం పిహెచ్ సిలో, వెంకటగిరి మండలం బంగారుపేట పిహెచ్సీలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ శివకృష్ణారెడ్డి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచ్ ఎ.రవిరెడ్డి, ఎంపిహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్లు సుశీల, ఎం.మురళి, స్టాఫ్ నర్సులు అజిత, జయసుధ, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనంలో అదుపుతప్పి

# వైసిపి నాయకురాలకి గాయాలు

**పుంగనూరు ప్రతినిధి 28 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**



కాగతి గ్రామపంచాయతీ నాయకులు కర్ణం వారి పల్లి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర పూజలు చేశారు. ఆ కార్యక్రమంలో వైసీపీ ఎస్పీ మహిళా నాయకురాలు షికారి పాలెం అనుప్రియ (20) పాల్గొని తిరుగు ప్రయాణంలో ఆమె ద్విచక్ర వాహనంలో సొంత పనుల మీద చౌడేపల్లికి వెళ్తున్న సమయంలో చిన్న కొండ మరి గ్రామం సమీపంలో కుక్కలు రోడ్డు మీద అడ్డు వచ్చి ,ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుమీద పడిపోవడం జరిగింది. ఈ క్రమంలో ఆమెకు గాయాలయ్యాయి. ఆమెను చౌడేపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రథమ చికిత్స చేయించి అనంతరం మదనపల్లికి తీసుకుపోవడం జరిగింది. అక్కడ గవర్నమెంట్ హాస్పిటల్లో చూయించి తర్వాత ఓ ప్రైవేట్ హాస్పిటలకు తీసుకెళ్లడం జరిగింది. ఆమె కుటుంబానికి చౌడేపల్లి వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ఆర్థికంగా దగ్గరుండి అన్ని చూసుకుంటామని భరోసా ఇచ్చారు.

## నగరంలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించండి.

### -కమిషనర్ మౌర్య



**తిరుపతి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలో గోవిందరాజ స్వామి మాడా వీధులు, రైల్వే స్టేషన్, పిజిఅర్ థియేటర్ రోడ్డు, పి.కె.లేఔట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పడిన తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను ఎప్పటికప్పుడు వేర్వేరుగా సేకరించాలని అన్నారు. మాడా వీధుల్లో దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను పరిశీలించి అన్ని దుకాణాల వద్ద ఏర్పాటు చేయించాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా అక్కడక్కడ కాలువల్లో చెత్త వేస్తున్నారని నిర్వాహకులకు అవగాహన కల్పించి పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చేలా చేయాలని అన్నారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

# పాత్రికేయులు ఆధ్యాత్మికతను చాటడం అభినందనీయం

### రెండవ రోజు పాత్రికేయ గణపతి వద్ద విశేష పూజలు - బీసీ విద్యార్థి సంఘం నాయకులు పగిడాల ఆనంద్ బాబు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)**
పాత్రికేయులు వృత్తి నిర్వహణలో ఉన్నప్పటికీ మట్టి గణపతిని నెలకొల్పి ఆధ్యాత్మికతను చాటడం అభినందనీయమని బీసీ విద్యార్థి సంఘం నాయకులు పగిడాల ఆనంద్ బాబు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమాచార భవన ఆవరణలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపయ్యను ఆయన సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆనంద్ బాబు సహకారంతో సుమారు 350 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో బిజీగా ఉన్న కర్నూలు పాత్రికేయులు గణనాధుని కొలవుదీర్చి పూజ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్లాస్టర్ పారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పర్యావరణహితాన్ని చాటడంపై అభినందనలు తెలిపారు.



ప్రతిరోజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మంజునాథ్ యాదవ్,కందనోలు శీను, , రామకృష్ణ, సాయి కుమార్ నాయుడు, ఆంజనేయులు, సత్య నారాయణ, అవినాష్,



చిరంజీవి విద్యాసాగర్, విజయ్ కుమార్, కిషోర్, గంగాధర్, అసిఫ్, పరమేష్, జయబాబు, తుపాకుల రమేష్, హరికృష్ణ పాత్రికేయులు విద్యార్థి యువజన సంఘం నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, పిడిఎసు భాస్కర్, రమణ తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# అక్రమ నాపరాతి తవ్వకాలు ఆపండి

### 3వ సారి తహసిల్దార్ కు పిర్యాదు

### తవ్వకాలు ఆపకుంటే లోకాయుక్త లో పిర్యాదు చేస్తాం



ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు



పిర్యాదు అందుకున్న ఎమ్మార్వో

**బషీరాబాద్, ఆగస్టు 28( ప్రజా రిపబ్లిక్)** ప్రభుత్వ ఆధీనంలోని వందల ఎకరాల గని భూములను నాశనం చేస్తున్న బషీరాబాద్ మండల అధికారులు స్పందించడం లేదని పిర్యాదు దారుడు రత్నప్ప ఆవేదన వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 297 లో పట్టా భూములు,ప్రభుత్వ భూములలో అక్రమ నాపరాతి తవ్వకాలను నిలిపివేసి, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జీవంద్గి రత్నప్ప తహసీల్దార్ షాహిదా బేగం కు గురువారం మరోసారి ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాపరాతి తవ్వకాలు నిలిపివేయలేనిచో సంబంధిత అధికారులు,అక్రమార్కులపై గ్రామ వాసుల తొ కలిసి హైద్రాబాద్ లోనీ లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# భారీ వర్షాలపై ఎంపీ అర్వింద్ ఆరా

### అధికారులు అప్రమత్తంగా ఉండండి

### బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించండి

### కలెక్టర్, ఎస్పీ లకు ఫోన్ లో మాట్లాడిన ఎంపి



**మల్లాపూర్ 29 (రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో ఫోన్లో మాట్లాడి, పరిస్థితిని తెలుసుకున్నారు. సచాలా గ్రామాలు నీట మునిగిపోయిన విషయాలను ఆయన కలెక్టర్, ఎస్పీ ల దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ, అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి, కనీస సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి, పంట నష్టం పై నివేదిక అందజేసి నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు.

# శ్రీ సాయి మేధ విద్యాలయంలో బొజ్జ గణపయ్య కు పూజలు

### పూజలు నిర్వహించిన కరెస్పాండంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు





**తాండూరు, ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్):** తాండూరు పట్టణం లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో బొజ్జ గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే వినాయక చవితి పండుగ సందర్భంగా పాఠశాలలో భారీ బొజ్జ మహాగణపతిని ప్రతిష్టించి పాఠశాల కరెస్పాండంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటివిఘ్నాలు కలగకుండా విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే విధంగా, చక్కగా చదువుకునేందుకు బొజ్జ గణపతి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి . ప్రతి సంవత్సరం పాఠశాలలో గణపతి పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకుగణపతి యొక్క ప్రాముఖ్యత, దైవభక్తి, దేశభక్తి ప్రతి విద్యార్థిలో కలిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నట్టు కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకుల పోట్లాటతో చెర్ల కొండాపూర్ లో ఆగిన డాంబర్ రోడ్ - గ్రామస్తుల ఆరోపణ



**రాయికల్ ఆగస్టు 27 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చేర్ల కొండాపూర్ డాంబర్ రోడ్డు మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్యన జరుగుతున్న పోట్లాటతో మా గ్రామానికి వచ్చినా డాంబర్ రోడ్డు కోటి 86 లక్షలు మంజూరు కాగా టెండర్ కూడా పిలిచి 18 నెలలు కావస్తుంది ఇంతవరకు పనులు మొదలు కాలేవని మైతాపూర్ నుండి కొండాపూర్ వాచు మార్గంలో రోడ్డు పూర్తి చెడిపోయిందని ఈ విషయమై నాయకుల వివరించావని ఇంతవరకు పనులు పూర్తికాలేవని వర్షాకాలం వస్తుంది మాకు మైతాపూర్ చెర్ల కొండాపూర్ పల్లె ను కలుపుతూ ఇటిక్యాల కాలేజ్ వరకు రోడ్డు కొరకు గత ప్రభుత్వం ఉండగా 86 లక్షలు మంజూరు ఇచ్చిందని కానీ వ్యయం పెరిగిందని కోటి 80 లక్షలు మంజూరు అయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేయించాడని ఆ గ్రామస్తులు అంటున్నారు ఏది ఏమైనా మా గ్రామానికి డా%శీ%బర్ రోడ్డు తప్పనిసరి కావాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి మీ మధ్య పోట్లాటలున్న మాట వాస్తవమేనని కానీ మాచెర్ల కొండాపూర్ రోడ్డుపై చూపించద్దని గ్రామస్తులు వేడుకుంటున్నారు

# బోర్నపల్లి ఉగ్రరూపం దాల్చిన గోదావరి నది



**రాయికల్ రురల్ ఆగస్ట్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలం బోర్నపల్లి వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో గోదావరి నది నిండుగా వరద ప్రవహిస్తోంది. పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న లో లెవెల్ వంతెనలపై వరదలు ప్రవహించడంతో జగిత్యాల నిర్మల్ జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అటు రాయికల్ నుండి మేడిపల్లి, కోరుట్ల, మెట్పల్లి, కడెం మండలాలకు కూడా రాకపోకలు నిలిచిపోయాయి.

# పురిటి నొప్పులతో నిండు గర్భిణి, జేసీబీ సాయంతో ఒడ్డు దాటింపు...



**రాయికల్ రూరల్ ఆగస్ట్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మం. భూపతిపూర్ కు చెందిన లక్ష్మీ అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో రాయికల్ కు తీసుకెళ్తుండగా రామోజీపేట - భూపతి పూర్ మధ్య గల లో లెవల్ వంతెన పై భారీగా వరద నీరు రావడంతో స్థానికులు జేసీబీ సహాయంతో గర్భిణీ సురక్షితంగా లో లెవల్ వంతెన దాటించి 108 లో రాయికల్ కు తరలించారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 28**
వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా,సురక్షితంగా జరిగేలా చూడాలన్న ఉద్దేశ్యంతో రామసముద్రం వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కార్యనిర్వాహకలను పోలీసు సిబ్బంది ఆదేశించారు.ఈ మేరకు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అన్ని గ్రామాలు మరియు పట్టణాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పోలీసులు ఇప్పటికే సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఉత్సవాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డీజే లకు అనుమతి లేదు.రాజకీయ పాటలకు అనుమతి లేదు.రాత్రి 10 తరువాత స్పీకర్ లను వాడ రాదు.అసభ్య నృత్య ప్రదర్శన ఉండకూడదు.ఇంకా చేయకూడని పనులు గురించి వివరిస్తూ ఉన్నారు.భక్తి పారవశ్యం తో,హిందూ సంప్రదాయ పద్ధతుల్లో,చెడు పద్ధతుల కు దూరంగా వేడుకలు జరిగేలా గ్రామాల్లో పెద్ద వారు,యువకులు, బాద్యత తీసుకోవాలని ఎస్సై డి.రమేష్ బాబు సూచించారు.

# సిర్గాపూర్ మండలం నల్లవాగు ప్రాజెక్టు లో నీటి ప్రవాహం అలుగు నుండీ నీటి ప్రవాహం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల నల్లవాగు గ్రామం లో అకాల వర్షాలతో అలుగు పొంగిపొర్లుతున్న విషయం తెలుసుకొని అలుగును పరిశీలించి డి.ఈ మరియు ఏ.ఇ లతో నీటి ప్రాజెక్టు పరిధిలోని నీటి ప్రవాహాన్ని అడిగి తెలుసుకుని భద్రత విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్. రమేష్ చౌహాన్ మాజీ ఎంపీపీ. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ. శ్రీనివాస్ రావ్ మాజీ సర్పంచ్. జయరాజ్ సాయిలు ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు.రాంరెడ్డి.మోహన్ రెడ్డి అజీమ్..బీ రాజు. పరుశరామ్ రెడ్డి ,గ్రామ పెద్దలు. పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# మూటపెల్లి వంతెనను పరిశీలించిన ఎంపీడీఓ చిరంజీవి






**రాయికల్ రూరల్ ఆగస్ట్ 28 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ మూటపెల్లి వాగు ని ఎంపీడీఓ చిరంజీవి గారు సందర్శించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ చేపల వేటకు గాని పశువులను మేపుటకు గాని స్థానాలకు గాని వెళ్లకూడదు అని వారికి సూచించారు ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్సారెస్పీ నుండి అధిక మొత్తంలో నీళ్లు రావడం వలన ఇక్కడ వాగు ఉధృతి ఎక్కువగా ఉన్నది అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరికీ సూచించారు

# రాయికల్ మండలంలో పలు గ్రామాల్లో అంబరాన్ని అంటిన వినాయక చవితి వేడుకలు





**రాయికల్ రురల్ ఆగస్ట్ 28 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో పలు గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు రకరకాల బొమ్మలతో మంగళ వాయిద్యాలతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది చిన్నారుల ఆట పాటలతో గ్రామంలో ప్రతి ఒక్కరు ఆనందంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు

# సిర్గాపూర్ మండల కేంద్రంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని పలుచోట్ల మురికి కాలువల నీళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి వాటిని పరిశీలించి, ఇక్కడ ఇబ్బంది పడుతున్న వారికి నిత్యవసర సరుకుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, ఎంబీర్ యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్, నర్సాగౌడ్, రాజా గౌడ్, రమేష్, నార్య నాయక్, సాయిలు, నర్సింలు,వసీం, జబ్బర్, నర్సింలు, ఇస్మాయిల్, గఫర్, శంకర్, రమేష్, శ్రీను, బాలయ్య తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను శ్రమ దోపిడికి పాల్పడుతున్న పరిశ్రమల యాజమాన్యాలు

### కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త పోరాటం

### ఆగస్టు 16 నుండి 29 వరకు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సిఐటియు సర్వేలు

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29రిపబ్లిక్ న్యూస్లి**
పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించకుండా యాజమాన్యాల పాల్పడుతున్నాయని, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని ఆగస్టు 16 నుండి 29 వరకు కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు ఆందోళనలతో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు..
ఈరోజు సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్ లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై క్యాంపెయిన్ వర్క్ షాప్ జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హాజరై మాట్లాడుతూ పరిశ్రమల్లో కాంట్రాక్టు క్యాజువల్ అప్రెండిషిప్ తదితర పేర్లతో ఉత్పత్తిలో వినియోగిస్తూ తక్కువ వేతనాలు ఇచ్చి సౌకర్యాలు కల్పించకుండా కార్మికులను శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు. చట్టపరమైన హక్కులు సౌకర్యాలు అమలు

# తాండూరు లో కొలువు దీరిన గణనాథులు..

ఆకట్టుకుంటున్న ఏఐ మట్టి గణనాథుడు -మేము సైతం అంటూ వినాయక మండపాలను ఏర్పాటు చేసిన చిన్నారులు.

పూజలు నిర్వహించిన చిప్ విప్, ఎమ్మెల్యే,ప్రముఖులు







**తాండూరు ఆగస్టు 28 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణంలో వివిధ ఆకారాలతో గణనాథులు కొలువుదిరారు. మొదటి రోజు గణనాథుల నిర్వాహకులు ప్రత్యేకంగా మండపాలు ఏర్పాటు చేసి గణనాథని ముస్తాపు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలువుదీరిన గణపతులలో వివిధ ఆకారాలు ఉన్న గణనాథులు ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా పాత తాండూరు మల్యాల సంఘం వారు ఏర్పాటుచేసిన గణనాథుడు నూతన ఏఐ టెక్నాలజీ సంకేతాన్ని ప్రదర్శిస్తూ మట్టి గణపతిన అందర్నీ ఆకర్షింప చేసింది. గణనాథులు మనిషి ఆకారం పోలి ఉండడం జతగా కలిసి ఉండడం ఆకర్షణగా మారింది. మరోవైపు పట్టణం లో చింతామణి గణనాథులు, వీణ ఆకారంలో ఉన్న గణనాథులు, పార్వతి పాదపూజ చేస్తున్న గణనాథుడు, శివుని ఆకృతి, డమరుక గణనాథులు ఇలా వివిధ భిన్న ఆకృతిలో గణనాథులు దర్శనమిచ్చాయి. ఇది ఇలా ఉంటే మేము సైతం అంటూ చిన్నారులు చిన్న మండపాలు వేసి అందులో గణేష్ ని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం కూడా అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా జరుపుకునే ఈ పండుగలో భాగంగా ఈ మండపమే ఒక నిదర్శనమని అందరూ అనుకుంటున్నారు. మొదటిరోజు పలు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని దర్శించుకున్నారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భద్రేశ్వర చౌక్ నందు తెలంగాణ రాష్ట్ర చిప్ విప్ మహేందర్ రెడ్డి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29రిపబ్లిక్ న్యూస్** మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన. వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు . గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు . వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపుర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు.

వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాంగం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి

# బి ఆర్ ఎస్ కు బిగ్ షాక్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.

## ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు,అమలు అవుతున్న విధానాన్ని బట్టి పార్టీలో చేరుతున్నాము.






**సోనాల 28 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సోనాల మండల కేంద్రంలోని దేవుళ్ నాయక్ తండాలో ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల.అరుణ్ ఆధ్వర్యంలో మహిళలు పురుషులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పార్టీ, రైతుల పార్టీ, సమస్త సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యంగా గత పది ఏళ్లలో రేషన్ కార్డు ఇవ్వకుండా బి ఆర్ ఎస్ మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడం,అదేవిధంగా గత పది ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసింది బి ఆర్ ఎస్ కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చాక ప్రతి ఊర్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అదేవిధంగా సన్నబియ్యంతో తింటూ పెద్దోడితో సమానంగా పేదోడు కూడా ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నాడని వీటన్నింటిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. దేవుళ్ నాయక్ తాండ గ్రామానికి చెందిన రాథోడ్.చంద్రకాంత్,రాథోడ్.సురేష్,రాథోడ్.దిలీప్,రాథోడ్ .కృష్ణ,రాథోడ్.లక్ష్మణ్,రాథోడ్.ప్రకాష్,ఆడే.చరణ్ సింగ్,రాథోడ్.గజానంద్, లక్ష్మణ్, మోహితే.కృష్ణం,శుభం,చౌహాన్.రాజు,నరేష్,చంద్రశేఖర్,రాథోడ్.సేవాలాల్, రాథోడ్.ప్రశాంత్,రాథోడ్.జాలం సింగ్,రాథోడ్.భరత్,రాథోడ్.మోతిలాల్,రాథోడ్.విలాస్ లకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గాజుల. పోతన్న, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపల్లి.అనిల్, పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, ఆత్మ డైరెక్టర్ ముండే.శ్రీధర్, జ్ఞానేశ్వర్, మాధవరావు పటేల్, అమృత్ రావ్, మహబూబ్, చెట్లపెల్లి.సుధీర్, గంగాధర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల నిర్వహణలో జాగ్రత్తలు పాటించండి...

## టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



**మెట్ పల్లి, ఆగస్టు 28: రిపబ్లిక్ న్యూస్.** భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల లో యువత అత్యుత్సాహం, నిర్లక్ష్యం వహించి ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలను విషాద భరితం చేయొద్దని, టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాద్ నుండి మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. బుధవారం పెద్దాపూర్ కెనాల్ లో ట్రాక్టర్ బోల్తా పడి మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి కుమారుడు గల్లంతు కావడం కలచివేసిందని అన్నారు. వినాయక చవితికి ముందు నుండే పోలీసులు.. ఆయా మండపాల నిర్వాహకులకు సంబంధిత పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇస్తూ రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షాకులతో పొంచి ఉన్న ప్రమాదాల నుండి అప్రమత్తంగా ఉంటూ, తమను తాము కాపాడుకుంటూ కుటుంబాలు సైతం వీధిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# వికలాంగ హక్కుల దినోత్సవం ఘనంగా జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు..





**శాంతిపురం ఆగస్ట్ 28 ( రిపబ్లిక్ న్యూస్)** కుప్పం మండలంలోని దలవాయికొత్తపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో వికలాంగుల హక్కుల దినోత్సవం మండల ఇన్చార్జి మురుగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్ మాదిగ గారు విచ్చేసినారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాదిగ, మురుగేష్ మాట్లాడుతూ..

వికలాంగుల తరపున గుంతెత్తి ప్రశ్నించడానికి మందకృష్ణ మాదిగ గారి తరపున గర్వంగా ఉంటుందని, అదేవిధంగా వికలాంగులకు పింఛన్ పెంపు వంటి అనేక విషయాల్లో మందకృష్ణ మాది గారి పోరాటం వర్ణించలేని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళమే కొత్తపల్లి గ్రామ ప్రజలు వికలాంగులు పాల్గొన్నారు..

# రెవిన్యూ అధికారులు న్యాయం చేయలేదని విషం తాగి మహిళ ఆత్మహత్యాయత్నం



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ )ఆగస్టు 28**

రామసముద్రం మండలం బలిజిపల్లిలో బాధితురాలి తండ్రి పేరున ఉన్న పట్టా భూమిని పెద నాన్న,ఆయన కొడుకు కబ్జా చేశారు.సర్వే చేసి భాగం పెట్టించండని కాళ్ళు అరిగేలా రెవిన్యూ అధికారుల చుట్టు తిరుగుతున్న మహిళకు,రెవిన్యూ అధికారులు న్యాయం చేయకుండా మోసం చేస్తున్నారు.డబ్బు అధికార బలం ఉన్న సీతప్పకే రెవిన్యూ సిబ్బంది వత్తాసుపలికి తనకు తీరని న్యాయం చేస్తున్నారు.ఇక ఎప్పటికి నాకు న్యాయం జరగదు.అందుకే అధికారుల సమక్షంలోనే చచ్చి పోవడానికి విషం తాగానని ఓ బాధితురాలు ఆరోపించడం గురువారం అన్నమయ్య జిల్లాలో తీవ్ర కలకలం రేపింది.మదనపల్లె మండలం,కొత్తవారిపల్లె గ్రామం,గాజులవారిపల్లెలో ఉంటున్న కృష్ణప్ప కుమార్తె(33)కు,రామసముద్రం మండలం,బలిజిపల్లెలో రెండు ఎకరాలకు పైగా తండ్రి పేరుతో వ్యవసాయ భూమి ఉంది.ఆ భూమిని తన పెద్ద నాన్న గజ్జల వెంకటరమణ,ఆయన కొడుకు గజ్జల సీతప్ప కబ్జాచేసి స్వాధీనంలో ఉంచుకొన్నారని ఆరోపించింది.తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తనకు భాగం ఇవ్వకుండా సీతప్ప వేదిస్తున్నాడని, ఏడాదన్నర కాలంగా పలు మార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు, తహశీల్దార్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.డబ్బు, అధికార బలానికి తలొగ్గిన రెవిన్యూ అధికారులు సీతప్పకే సపోర్టు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.గురువారం భూ సర్వే చేస్తున్నామని పిలిసి సీతప్పకే వత్తాసు పలకడంతో తనకు ఇక న్యాయం జరగదని విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపింది.అధికారుల సమక్షంలో ఆత్మహత్యకు యత్నించిన బాధితురాలని కుటుంబీకులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధితురాలు మంజులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# టాస ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వ్యర్థాలు చెరువులో చేరడం వల్ల చాపలు చనిపోయి దుర్గంధం





**గుడిపాల : ఆగస్టు : 28 (రిపబ్లిక్ న్యూస్)** చిత్తూరు జిల్లా గుడిపాల మండలం, 189 కొత్తపల్లి టాస ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వారు విషపూరితమైన కంపు భరించలేని నల్లని విషపూరితమైనటువంటి నీటిని గుడిపాల మండలం శ్రీరంగపల్లి పంచాయతీ, శ్రీరంగపల్లి చెరువులో వదిలి ఆ నీరు వల్ల చాపలు చనిపోయి చెరువులోని నీరు మొత్తం కలుషితమైపోయింది, ఈ కారణంగా ప్రజల అనారోగ్యం పాలవుతున్నారు ఈ నీటిని లారీ వాటర్ టాంకర్ తో ప్రతిరోజు 10 సార్లు అంతకన్నా ఎక్కువగా పెయినపల్లి మరియు అరుల్ పురం రూట్ నందు మధ్యలో వీళ్లు ఒక చిన్న గుట్ట యందు ఈ నీటిని వదులుతున్నారు ఈ ప్రదేశంలో దయవుంచి దీన్ని మీరు క్లియర్ చేయవలసిందిగా మేము విన్నవించుకుంటున్నాము. వీటిపై మేము రీజనల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తిరుపతి వారికి కంప్లైంట్ చేసినాము, మీరు28-08-2025 వ తేదీన శ్రీరంగంపల్లి చెరువు పొల్యూషన్ నీరుని తీసుకుని వెళ్ళినారు. దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్తులు కోరారు

# ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి మరియు ఫకీర్ కొండాపూర్ గ్రామల్లో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్..





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28: రిపబ్లిక్ న్యూస్.** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని తెలిపారు..పాత శిథిలావస్థ ఇండ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అవసరం ఉంటే నాకు కాల్ చేయగలరని తెలిపారు..మీ మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరు వారు పునరావాస కేంద్రాన్ని తగిన సమయంలో ఏర్పాటు చేసి మీకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తారని..ఎర్ధండి గోదావరి ఎక్కువగా ప్రవహిస్తునందువల్ల రైతులు వాగులు, వంకలు చెరువులు మరియు గోదావరి పరిసరాలకు దూరంగా ఉండలని వర్షాలు తగ్గే వరకు మోటార్ల వద్దకు వెళ్లకుండా ఉండడం మంచిదని తెలిపారు..వినాయక మండపాల వద్ద మండలి సభ్యులు, యువకులు,భక్తులు విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండగలరని తెలిపారు..భారీ వర్షాలు కురిసినవుడు ఫకీర్ కొండాపూర్ గ్రామస్థులకు రాకపోకలకు ఇబ్బంది అయితున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం...%దీ=వా% ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసి పిల్లర్లు పూర్తయిన తరువాత నిధులు ఇవ్వకుండ పనులు నిలిపివేసిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ..ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు వేడుకున్న నిధులు మంజూరు చేస్తలేదని ఆవేదన వ్యక్తం చేసారు..త్వరలో బ్రిడ్జి నిర్మాణనికి కావాల్సిన నిధుల కోసం ప్రభుత్వంతో పోరాడుతానని అన్నారు...

ప్రజా రిపబ్లిక్



# ఇదేం విడ్డూరం సార్..!

**ఆదేశాలిచ్చే మీరే.. ప్లాస్టిక్ కవర్ వాడితే ఎలా ? - ప్లాస్టిక్ నిషేధం పై వైద్య ఆరోగ్యశాఖ అంతులేని నిర్లక్ష్యం**

**-ఏకంగా జిల్లా వైద్యాధికారే ప్లాస్టిక్ కవర్లలో సరుకులు పంపిణీ**

**నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 28,(రిపబ్లిక్ న్యూస్):-** ప్రధానంగా ముఖ్యంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి జీవవైవిధ్యానికి రక్షణ కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల (సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్) తయారీ, అమ్మకం, వాడకంపై నిషేధాలు విధించాయి. ఈ ఆదేశాలను పటిష్టంగా అమలు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాల్సిన జిల్లా స్థాయి అధికారులే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లాలోని పలువురు వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం తరఫున నిత్యవసర సరుకులు మంజూరయ్యాయి. ఆ నిత్యవసర సరుకులను శు క్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంత వరకు బాగానే ఉన్న వారు సరుకులు పంపిణీ చేసేందుకు వాడిన ప్లాస్టిక్ కవర్ చూస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అమలు పై అంతులేని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అవగతం అవుతోంది. దీంతో ప్రభుత్వ ఆదేశాలు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అమలుకు నోచుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



ఏకంగా జిల్లా వైద్యాధికారే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తూ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చర్చకు దారి తీసింది. ఎవరైనా చిన్న,చితక చిల్లర కొట్టు వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే అలాంటి వారి షాపులను తనిఖీలు చేసి జరిమానాలు కూడా విధించారు. అలాంటిది ప్రజారోగ్యంపై దృష్టి సారించాల్సిన వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులే ఈ విధంగా ప్లాస్టిక్ కవర్లలో పలువురు వ్యాధిగ్రస్తులకు సరుకులు పంపిణీ చేయడం పై ఇదేం విడ్డూరం సార్.. అని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆదేశాల అమలులో అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన మీరే ఈ విధంగా నిషేధించిన ప్లాస్టిక్ ను ఏ విధంగా వినియోగిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. ఇది చూడటానికి చిన్న విషయమే అయినప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు ఈ విధంగా చేయడం వల్ల చర్చకు దారితీస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరోసారి ఇలాంటి తప్పిదాలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో తలనీలాలు బహిరంగ వేలం

**రూ.51 లక్షల 77 వేలు రాబడి.**

**గత సంవత్సరం కన్నా రూ.9.52 లక్షలు ఆదాయం.**

**ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**



**పాణ్యం. ప్రతినిధి ఆగస్టు 28.ప్రజా రిపబ్లిక్ న్యూస్,** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం నిర్వహించిన తలనీలాలు ప్రోగు చేసుకొనెడి హక్కు గుత్త బహిరంగ వేలము వల్ల 51 లక్షల 77 వేల 777 రూపాయలు రాబడి వచ్చినట్లు ఆలయ ఈవో యం. రామక్రిష్ణ తెలిపారు. దేవస్థానము నందు శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించెడి తలనీలాలు ఒక సంవత్సరం కాలము ప్రోగు చేసుకొనెడి హక్కు గుత్త బహిరంగ వేలము నిర్వహించగా 13 మంది సభ్యులు ఒక్కొక్కరు రెండు లక్షలు ధారావత్తు చెల్లించి పాటలో పాల్గొనగా 41 లక్ష 50 వేలకు బనగానపల్లె పట్టణం బాలాంజనేయులు హెచ్చు పాటదారునిగా నిలిచారని ఆయన తెలిపారు. అనంతరం షీల్డ్ టెండర్ బాక్స్ ఓపెన్ చేయగా ఎవ్వరు పాల్గొనలేదు. ఈ టెండర్ ఓపెన్ చేయగా గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన కాస్ మౌస్ హేర్ ఇంటర్నేషనల్ కంపెనీ వారు రూ. 51,77,777/- లు హెచ్చు పాట కోడ్ చేసి దక్కించుకున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరము రూ. 42,25,500/- రాగా, ప్రస్తుతము పాట 51,77,777/- లు వచ్చినదని గత సంవత్సరము కన్నా రూ.9,52,277/- ఆదాయము వచ్చినదని అన్నారు. ఈ వేలము నంద్యాల డివిజన్ దేవాదాయ శాఖ అధికారి పి.శ్రీహరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్ తో జాగ్రత్త



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 28)**

నకిలీ ఏపీకే ఫైల్స్ తో ప్రజలు జాగ్రత్త.ఎపికె ఫైల్స్ లింకులను తొందరపడి క్లిక్ చేయకండి.

డౌన్ లోడ్ / ఇన్ స్టాల్ చేయకండి. మీ వ్యక్తిగత / బ్యాంక్ ఖాతా వివరాలు దొంగిలించబడతాయి.

నకిలి ఎపికె ఫైల్స్ ను క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతారు. మీ ఖాతాల్లోని డబ్బులు దోచేస్తారు.

నకిలీ ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ చలాన్ పేరుతో వచ్చే మెసెజ్ లు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు.వివిధ సామాజిక మాధ్యమాల్లో ఆర్టీవో చలానా . ఏపీకే, ట్రాఫిక్ చలానా, ఈ చలానా, పీఎం కిసాన్ ఎస్బిఐ రివార్డ్స్ అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు.

ఈ లింక్ను క్లిక్ చేసి డౌన్లోడ్ చేసుకునే వారి ఫోన్లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఎపికె ఈ చలాన్ పేరున నేరం చేసే విధానం.ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా ఏపీకే ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి.ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే అది మీ ఎస్ఎంఎస్ లను యాక్సెస్ చేయగలదు ఓటిపి లను తెలుసుకోవచ్చు మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు.జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. గుర్తు తెలియని, అనధికార లింక్ లను క్లిక్ చేయకండి. ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయకండి. వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్ ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. ఓటిపి అలర్ట్స్ ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి.సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా **www.cyber-crime.gov.in** ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నా

**6.74 కోట్ల రూపాయల విలువైన (128 స్లైస్) సిటీ స్కాన్ ను ప్రారంభించిన మంత్రి టి.జి.భరత్**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 28(రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అన్ని కార్పొరేట్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ పేర్కొన్నారు.

మంగళవారం సాయంకాలం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 6.74 కోట్ల రూపాయల విలువగల 128 స్లైస్ డబుల్ సిటీ స్కానింగ్ మిషన్ ను పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... మొదటినుంచి నా ధ్యేయం నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి అని తెలుపుతూ ఉంటాను. అందులో భాగంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకుని వెళ్లే దానికి అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఇప్పుడు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా 6.74 కోట్ల రూపాయల విలువైన 128 స్లైస్ డబల్ సి టి స్కాన్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని,ఇటువంటి సేవలు కేవలం హైదరాబాదు, బొంబాయి వంటి మహా నగరాలలోనే అందుబాటులో ఉందని తెలిపారు. లక్షల సంఖ్యలో వైద్యం కోసం వచ్చే ఆసుపత్రులను నడపడం అంత



సులభం కాదని ఇక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది బాగా కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పించడంలోనూ, భవనాలు నిర్మించడంలోనూ, క్రొత్త పరికరాలు తీసుకుని రావడంలోనూ నేను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని మంత్రి తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులతో ఎల్లప్పుడూ చర్చలు సాగిస్తూ ఉంటానని తెలియజేశారు.

రాష్ట్రమంతటా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా 38 రూపాయలు క్యూబిక్ మీటర్ చొప్పున సరఫరా చేస్తున్నారని అదే విధంగా కర్నూలు జనరల్ ఆసుపత్రికి కూడా సరఫరా చేస్తున్నారని ఈ విషయంపై నేను ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నా సొంత ఆసుపత్రికి కేవలం 12 రూపాయలు చొప్పున ఆక్సిజన్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కావున వెంటనే కాంట్రాక్ట్ రద్దు చేయటము లేదా సరఫరా ధరను తగ్గించడం జరిగే లాగా ప్రభుత్వ ధనము పొదుపు చేసేలాగా కృషి చేస్తున్నామని తెలిపారు. కోట్ల రూపాయల ధనము అధికంగా చెల్లించడం మంచిది కాదని తెలిపారు. ప్రజల కొరకు ఇంత మంచి ఉపకరణాన్ని అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ... ఈ సిటీ స్కానింగ్ వలన మన రాష్ట్రంలోని ఏడు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇతర సీటి స్కానింగ్ లలో రోగి దాదాపు అరగంట సమయం వెచ్చించే అవసరం ఉంటుందని కానీ దీని ద్వారా కేవలం ఐదు నిమిషాలలో మంచి క్వాలిటీతో పరీక్ష పూర్తవుతుందని తెలియజేశారు. దక్షిణ భారతదేశంలోనే మొదటగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఈ స్కానింగ్ ను అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డీజీఎం శ్రీనివాసమూర్తి,పి. ఆర్.ఓ శ్రీకాంత్ ఈ స్కానింగ్ మిషన్ యొక్క విశిష్టతలను తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం శ్రీనివాస్ మూర్తి, పి.ఆర్.ఓ శ్రీకాంత్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**



**శ్రీ సత్య సాయి పెనుకొండ, ఆగస్టు 28, (రిపబ్లిక్ న్యూస్):**నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మంత్రి సవితమ్మ తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చిన్న మంతురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేష్ కుమారుడు సాయి కళ్యాణ్ బీటెక్ చదువుతున్నారు. తీవ్ర అనారోగ్య బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.చికిత్స కోసం దాదాపు 20 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అనంతరం మరో శస్త్ర చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న సాయి కళ్యాణ్ కి సీఎం సహాయ నిధి నుంచి రూ. 5,32000 రూపాయలు చెక్కును మంత్రి సవితమ్మ మంజూరు చేపించారు. అదేవిధంగా మంత్రి సవితమ్మతో పాటు దాతల ద్వారా రూ.2,25000 వేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాతిక సంవత్సరాలుగా కళారాధన సాంస్కృతిక సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్

**. మాతృభూమికి కళార్చన పోటీల పుస్తకాలను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్**

**. సెప్టెంబర్ 1 నుండి 14వ తేదీ వరకు పాఠశాల స్థాయి బాలలకు వివిధ అంశాలలో పోటీలు**

**. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో కళారాధన, ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణ**



**నంద్యాల ఆగస్టు 28( రిపబ్లిక్ న్యూస్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ గత 24 సంవత్సరాలుగా ఆగస్టులో దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాతృభూమికి కళార్చన పేరిట పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఆగస్టులో జరిగిన పాఠశాలల పరీక్షల నేపథ్యంలో ఈ పోటీలను ఈ సంవత్సరం సెప్టెంబర్ 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పోటీల వివరాలతో రూపొందించిన పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ ఈ సంవత్సరం రజతోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా, క్రమం తప్పకుండా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి నంద్యాలలో కళల వైభవానికి, నంద్యాల కళా వైభవాన్ని దేశవ్యాప్తం చేయడంలో కళారాధన కృషి ప్రశంసనీయమన్నారు. డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదనరావు కళల అభివృద్ధికి కోసం చేసిన సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని, కళా రత్న, ఉగాది పురస్కారాలు, కందుకూరి నాటకరంగ పురస్కారాలు, నంది పురస్కారాలు పునరుద్ధరించారని అన్నారు. డాక్టర్ మధుసూదన్ రావు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు అనేక పోటీలను పాఠశాల విద్యార్థులకు 3 వయస్సు కేటగిరీలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారంతో, కళారాధన, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత 24 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ పోటీలను ఒక జాతీయ నాయకునికి అంకితం చేస్తూ వారి ఫోటోతో కూడిన మొమెంటోలను బహుమతులుగా అందజేస్తున్నామని, ఈ సంవత్సరం మాతృభూమికి కళార్చన పోటీలను మహా కళాకారుడు, తెలుగుజాతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కు అంకితం చేస్తూ , ఆయన చిత్ర పటంతో కూడిన బహుమతి షీల్డ్ లు రూపొందించి అందజేస్తామన్నారు. పోటీల వివరాలకు బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న కళారాధన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకోవడానికి 8142962974, 63 00 71 5927, 79 89 627760 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళారాధన ఉపాధ్యక్షులు ఏవిఆర్ ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్, సంయుక్త కార్యదర్శి సోమేసుల నాగరాజు, జానపద కళా విభాగ సహాయ కార్యదర్శి రామసుబ్బయ్య, సాంకేతిక విభాగం సహాయ కార్యదర్శి షేక్ మజీద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

**పోటీలు నిర్వహించే అంశాలు:**

మూడవ తరగతి వరకు సబ్ జూనియర్, నాలుగో తరగతి నుండి ఏడవ తరగతి వరకు జూనియర్, 8 9 10 వ తరగతి వారు సీనియర్ విభాగాలుగా పోటీల నిర్వహిస్తారు. లఘు చలనచిత్ర విశ్లేషణ, చిత్రపట విశ్లేషణ, కవితా రచన, లేఖ రచన, పూర్తిగా తెలుగులో మాట్లాడడం దేశభక్తి, సాధారణ, జానపద, శాస్త్రీయ పాటల పోటీలు, వాద్య సంగీతం, స్కిట్స్, మూకాభినయం, మిమిక్రీ , ఆంగ్ల రైమ్స్, పద్య పఠనం, తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ భాషలలో చక్కటి చేతి రాత,కథ చెబుతా వింటారా, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, శాస్త్రీయ, జానపద, ఆధునిక, నృత్య పోటీలు, దేశభక్తి బృంద నృత్యాలు, ఏకపాత్రాభినయం, సంస్కృత శ్లోకాలు, కవితా గానం, చిత్రలేఖనం,స్పాట్ డ్రాయింగ్, క్విజ్ ,వేషధారణ పోటీలు నిర్వహిస్తారు.

# జడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**మెటు పల్లి, ఆగస్టు 28: రిపబ్లిక్ న్యూస్.**



మెట్పల్లి మాజీ జడ్పిటిసి లక్ష్మీ %-% శ్రీనివాస రెడ్డిల కుమారుడు శ్రీకర్ వాగులో గల్లంతయ్యాడు.బుధవారం వినాయకుని తరలించే క్రమంలో పెద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ మాత్రం వాగులో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కోరుట్ల నిజయోకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో పాటు లక్ష్మణ్ కుమార్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటికి శ్రీకర్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో నీటి ప్రవాహాన్ని తగ్గించాలని సంబంధిత శాఖ అధికారులకు జీవన్ రెడ్డి సూచించారు. వారి వెంట పార్టీకి చెందిన నాయకులు, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## విద్యుత్ బారాలు స్మార్ట్ మీట్లకు వ్యతిరేకంగా

# మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కండి

### వామపక్ష పార్టీల పిలుపు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)** విద్యుత్తు భారాలు స్మార్ట్ మీటర్ ను రద్దు చేయాలని కోరుతూ మరో విద్యుత్ పోరాటానికి సన్నద్ధం కావాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆగష్టు 28, 2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహీద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు నందిగామ గాంధీ సెంటర్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఆ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెంచిందని, రాష్ట్రం లో ప్రజలు పెద్ద ఎత్తునవామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. ఆగస్టు 28 న ఛలో అసెంబ్లీ సందర్భంగా హైదరాబాద్ బషీర్ బాగ్ లో లాఠీ చార్జి, కాల్పులు జరిపిందని ముగ్గురిని ప్రభుత్వం బలికొన్నదని అన్నారు. ఆ తర్వాత 15 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచడానికివెనుకాడాయన్నారు. మేము అధికారం లోకి వేస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రూ.30 వేలు కోట్లు విద్యుత్ భారాలు వేసిందని, స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని, వాటికి వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు.సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ అమర వీరుల త్యాగాల స్ఫూర్తి తో పోరాడతా మని అన్నారు.సూపర్ సిక్స్ పేరుతో ప్రజలపై లక్ష కోట్ల భారాలు మోపిందన్నారు.

సిపిఎం కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు. సిపిఐ నాయకుడు చుండూరు సుబ్బారావు అమరుల చిత్ర పటానికి పూలమాలలు వేశారు.

విద్యుత్ ఉద్యమ అమర వీరులారా! ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు.

మీ త్యాగాలను వృధా కానివ్వ బోమని మీరు చూపిన సమర శీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ - ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. జోహార్ కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కోటకళ్యాణ్, సిపియం నాయుకులు సయ్యద్ ఖాసీం, జి.గోపినాయుక్, వి. రవిశేఖర్, లాజర్, కరి వెంకటేశ్వరావు, సిపిఐ నాయుకులు కట్టా చాంమతి, అంజినేలు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటిని సప్లై చేయటం మరిచిన

### పురపాలక సంఘం అధికారులు- పాలకవర్గం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణంలో దాదాపు గత వారం రోజులుగా మునిసిపాలిటీ అధికారులు మంచినీటిని సప్లై చేయటం ఆపివేశారు. ఈ( 2025) సంవత్సరంలో మంచినీటి సప్లై మూడుసార్లు పైగా ఆపివేశారు. ఎందుకు ఆపివేశారు అని అడిగిన వారికి ఏవో వివిధ రకాల కారణాలను చెబుతూ వస్తున్నారు. ఏ పాలకులు అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఈ కష్టాలు తప్పడం లేదు. శాశ్వత పరిష్కారం కనుగొనలేని పాలకులు- అధికారులు ఉండిన నేమి? మండిన నేమి? అని ప్రజలు తిట్టుకుంటున్నారు.విద్యుత్ శాఖ వారు విద్యుత్ సబ్స్టేషన్లలో రిపేర్లు వచ్చినప్పుడు ఏ ఏ ప్రాంతాల్లో ఎప్పటినుంచి ఎప్పటి వరకు సమయాన్ని ప్రజలకు తెలియపరుస్తూ విద్యుత్ సప్లై నిలిపివేస్తున్నారు. ఒకటి రెండు రోజులు ముందుగాను లేకపోతే నాలుగు రోజులు ముందుగానే ప్రజలకు తెలియపరుస్తున్నారు.ఇప్పుడు నందిగామ మున్సి పాలిటీ అధికారులు ప్రజల పట్ల కనీసం బాధ్యతగా కూడా వ్యవహరించకుండా, ప్రజలకు కనీసపాటి సమాచారం ఇవ్వకుండా మంచినీళ్ల సప్లై ఎందుకు ఆపివేస్తున్నారో కూడా వివరణ ఇవ్వకుండా ఈ రకపు పద్ధతికి అలవాటు చేస్తున్నారు అని ప్రజలు భావిస్తున్నారు. ఈ విధంగా సంవత్సరం మొత్తంగా దాదాపు నెల రోజులకు పైగానే మంచినీటి సప్లై నిలిపివేస్తున్నారు. కానీ వాటర్ ట్యాక్స్ ను 12 నెలలకువసూలు చేస్తూనే ఉన్నారు.ఏమిటిచిత్రం?దీనిని ఏమనాలి?. బెదిరించి వసూలు చేయడం వలన ప్రజలు ఎవరు మాట్లాడటం లేదని మీ పద్ధతుల్లో మీరు ఉంటే రాబోవు కాలం ప్రతికూల పరిస్థితులను పాలకవర్గమే ఎదుర్కోవాల్సి ఉంటుంది.కనుక ఇప్పటికైనా మంచినీటిని త్వరగా వేగంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు. వినాయక చవితి పండగ రోజుకైనా మంచినీళ్లు వస్తాయని ప్రజలు ఆశించి భంగపడ్డారు. ఆగ్రహాలతో ఉన్నారు. పాలకవర్గం - అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చైల్డ్ మ్యారేజ్ ప్రెగ్నెన్సీ ల జాగ్రత్తలపై లీగల్ లిటరసీ




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ పై ప్రెగ్నెన్సీ ల జాగ్రత్తలపై లీగల్ లిటరసీ కార్యక్రమాన్ని ది: 28/8/2025 తేదీన కెవిఆర్ కాలేజ్ ఉదయం 12:30 గంటలకు కె.వి.ఆర్ కాలేజీ నందు విద్యార్థులను ఉద్దేశించి కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ప్యానల్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ షేక్ ఆజాద్ న్యాయవాదులు కొమ్మినేని మౌలేశ్వరావు. రామారావు. బాలాజీ మహిళా న్యాయవాది కే దివ్య కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప అధ్యాపకులు జిల్లా లీగల్ సెల్ కం ప్రొహిబిషన్ ఆఫీసర్ కె కిరణ్ అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు ఫోక్సో యాక్ట్ గురించి బాల్యవివాహాలు నిరోధక చట్టం గురించి ర్యాగింగ్ నిరోధక చట్ట%శీ% గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## పిఎమ్ఏవై ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో ఆ అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆ అధికారులకే తెలియాలి. అక్కడ పట్టించుకునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వాళ్ళు వచ్చి పట్టించుకుమున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. తర్వాత ఇల్లులు కట్టలా ఆతర్వాత బ్యాంక్ వారు ఇళ్ళు మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్,మెస్సేజ్, ఇమెయిల్స్ ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదు. తర్వాత ప్రభుత్వం మారింది తెలుగుదేశం జనసేన బిజేపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము మీకు జిం3 ఇళ్ళు ఇస్తాము మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవ్వన్నీ దృష్టిలో ఉంచుకుని అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద నమ్మకంతో బలంగా కోరుతున్నారు.

## వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ప్రతినిధి,ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ గురువారం జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలం పాడు బ్రిడ్జి వద్ద రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులతో కలిసి వరద పరిస్థితిని పరిశీ లించారు. అదేవిధంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని కూడా పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## వినాయక నిమజ్జనమునకు ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పురపాలక సంఘం పరిధిలో నివసించు ప్రజలకు విజ్ఞప్తి వినాయక చవితి పండుగ సందర్భముగా వినాయకుని నిమజ్జనమునకు కావలసిన ఏర్పాట్లు చేయుటకు గాను మున్నేరు బ్రిడ్జి ను నందిగామ పురపాలక సంఘ మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు సి.ఐ. వై వి యల్ నాయుడు పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు జారీ చేయుట జరిగినది. కావున వినాయకుని నిమజ్జనం చేయు ప్రజలు ఆప్రమత్తముగా తగు జాగ్రత్తల తో నిమజ్జన కార్యక్రమము నిర్వహించవలసినదిగా తెలియజేయడమైనది.

# దాడి ఘటనపై రంగంలోకి జిల్లా ఎస్పీ రత్న

### ఇందులో రాజకీయాలకు తావులేదు -వైద్యులు, సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు

### ఆసుపత్రుల్లో పోలీస్ అవుట్ పోస్ట్ లలో సిబ్బందిని పెంచుతాం -జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న ఐపీఎస్

**శ్రీ సత్యసాయి క్రైమ్, ఆగస్టు 28, (రిపబ్లిక్ న్యూస్):**

కదిరిలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిపై బుధవారం రాత్రి సుమారు 20 మంది అల్లరి మూకలు వైద్యులపై దాడి చేశారు. అయితే వైద్యులపై జరిగిన దాడిలో ఓ మహిళా డాక్టర్ గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు. యువకులు మద్యం మత్తులో ఈ దాడికి పాల్పడినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ గురువారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. గొడవకు గల కారణాలను పోలీసు అధికారులతో ఆరా తీశారు. అనంతరం గొడవలు గాయపడి వార్డులో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడారు . గొడవకు తీసిన కారణాలను కుటుంబ సభ్యులు, గాయపడిన వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయం లేదని తాగిన మైకంలోనే మాపై దాడి చేశారని బాధితులు వారి కుటుంబ సభ్యులు ఎస్పీ ఎదుట తెలియజేశారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడిన వైద్యులు సిబ్బందితో మాట్లాడి ఈ గొడవ జరిగిన పరిస్థితులను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వారికి తెలియజేశారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఇందులో రాజకీయాలకు ఎలాంటి తావులేదన్నారు. అనంతరం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ కారణంగానే బాధితులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారన్నారు. ఆ సమయంలో కొందరు ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బందితో పాటు సెక్యూరిటీ గార్డు పై కూడా దాడికి పాల్పడ్డారన్నారు.ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై రెండు కేసులు కేసు నమోదు చేయడంతో పాటు వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడి చేసిన దానిపై కూడా మరో కేసు నమోదు చేశామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇలాంటివి జరిగినప్పుడు ప్రజలు వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు స్పందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.మద్యం మత్తులో జరిగిన ఘర్షణను కొన్ని మీడియా సంస్థల్లో రాజకీయ గొడవలని వచ్చిన కథనాలలో వాస్తవం లేదని ఇందులో ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు .

ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పోలీస్ అవుట్ పోస్ట్ లలో సిబ్బందిని పెంచుతామని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

ఈ ఈ సమావేశంలో, ఆర్డిఓ శర్మ గారు, డి.ఎస్.పి శివ నారాయణస్వామి, ప్రభుత్వ వైద్యులు, సిఐలు, నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి నాగేంద్ర, ఎస్సైలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లికుమారున్ని ఆశీర్వదించిన మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం కొనయపాలెం గ్రామంలో పార్టీ నాయకులు మార్కాపూడి మోహనరావు కుమారుని వివాహ కార్యక్రమానికి ముందు నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకు లతో కలిసి పెళ్లి కుమారుడుని ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువును తలపిస్తున్న నేషనల్ హైవే రోడ్డు

### హైవే గతుకుల్లో పడి కమాన్ కట్టలు విరిగి నిలిచిన లారీ. ట్రాఫిక్ కు అంతరాయం.

### అసలే వర్షాలు. పట్టించుకోని అధికారులు. నిద్రమత్తులో హైవే సిబ్బంది.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణ శివారు అంబారుపేట క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే ఫ్లై ఓవర్ పక్కన హైవే రోడ్డు రెండు అడుగుల గుంటల మయంతో చెరువును తలపిస్తుంది. గురువారం సాయంత్రం మహారాష్ట్రకు చెందిన లారీ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చిన సమయంలో గతుకుల్లో పడి కమాన్ కట్టలు విరిగి లారీ ఆగిపోయింది. లారీ డ్రైవర్ మాట్లాడుతూ దేశమంతా జాతీయ రహదారిపై తిరిగాను. ఇంత గతుకుల రోడ్డు ఎక్కడ లేదని ఆరోపించారు. గత ఆరు సంవత్సరాలుగా హైవే ఫ్లైఓవర్ పనులు నత్త నడక నడుస్తున్నాయి. హైవే సిబ్బంది తక్షణమే స్పందించి రెండు అడుగుల మేర ఏర్పడిన గుంటలపై అర్జెంటుగా మెటల్ వేసి ఫ్లైఓవర్ పనులు తొందరగా పూర్తి చేయాలని నందిగామ పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మున్సిపల్ కమిషనర్ లోవరాజు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు28 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పురపాలక సంఘం పరిధిలో నివసించుచున్న ప్రజలకు విజ్ఞప్తి, పట్టణములో కురుస్తున్న భారీ వర్షముల వలన మున్నేరు స్కీం వద్ద వరదల కారణంగా మంచినీరు సరఫరా చేయు మోటార్లు ఆన్ చేయాడానికి అవకాశం లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని, ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు కోరారు. నీటి ప్రవాహం తగ్గిన వెంటనే మోటార్లను రిపేర్ చేసి నీరు విడుదల అత్యవసరంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం కీసర, గుడిమెట్ల నుంచి వచ్చే నీటినే పురపాలక సంఘ పరిధిలో సర్దుబాటు వల్ల నీటి విడుదల ఆలస్యంగా జరుగుతుందని తెలియజేయడ మైనది. త్రాగు నీటికి అంతరాయం ఏర్పడటం వలన ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయగలవారమని తెలియపరచుకోనుచున్నాము. ఇటివల ప్రధాన డ్రైయిన్ల నందు పూడిక తీసిన కాలవలను పరిశీలించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాలు పడుతుండటంతో నీటిని కాచి చల్లార్చుకొని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.